ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones : 74212, 74343

చందా రేట్లు

	విడిగా పోస్టుద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 13 : : సంచిక 133 | విజయవాడ, నవంబరు 4, 1972 శనివారం | 6 పేజీలు : : 18 పైసలు Inclusive of Excise Duty

122559

కొత్త చిన్న విమానం

న్యూఢిల్లీ, నవంబర్ 3— [illegible] విమాన సదుపాయ సంస్థ విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చిన్న విమానాన్ని రూపొందించి, నిర్మించారు. దీనిపేరు [illegible]. ఇది సుమారు 2,740 మీటర్ల ఎత్తువరకు గంటకు 96 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుంది. ఈ విమానం విగరడానికి, క్రిందకు దిగడానికి సుమారు 40 మీటర్ల పొడవుగల క్షేత్రం సరిపోతుంది. దీన్ని "ఆబోగిరో" అని పేరు పిలుస్తున్నారు. దీనికి, పూలూలు కొనిపెట్టేందుకు వేచి వుంది.

ముల్కీ నిబంధనల సమస్యపై కీలకమైన సంభాషణలు

శ్రీ చెన్నారెడ్డి, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ ఇస్తాయిల్ ప్రభృతుల ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

ముల్కీ నిబంధనల సమస్యపై జరుగుతున్న ప్రధానమైన చర్చలలో పాల్గొనడానికి నేటి ఉదయం ఇక్కడినుంచి మరికొందరు ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెసు నాయకులు ఢిల్లీ వెళ్ళారు.

వారిలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, మాజీ మంత్రులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ నారాయణరెడ్డి వున్నారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కూడా ఇదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ గోపాలరెడ్డి, మాజీ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు (ఎం. పి.), రాష్ట్రంనుంచి మరికొందరు పార్లమెంట్ సభ్యులు నిన్ననే ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లీలోనే వున్న మాజీ ముఖ్యమంత్రి, ఇప్పుడు ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇదివరకే ప్రధానిని కలుసుకొని, ముల్కీ సమస్యపై తన అభిప్రాయాలను తెలియజేశారు.

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పువల్ల ఉత్పన్నమైన సమస్యపై తమ మధ్యగల విభేదాలను పరిష్కరించుకొని, తగిన నిర్ణయాన్ని కనుగొనే నిమిత్తం తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకులందరు ప్రస్తుతం ఢిల్లీలోనే వున్నారు.

ఉభయ ప్రాంతాలనుంచి ఉద్యోగుల సంఘాల ప్రతినిధులుకూడా ఢిల్లీలోనే ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన వివిధ అంశాలపై తమ తమ వైఖరుల గురించి మంత్రులకు, ఇతర రాజకీయ నాయకులకు నచ్చచెప్పడంలో నిమగ్నులై వున్నారు.

కాగా, ముల్కీ నిబంధనల రద్దును కోరుతూ మొత్తం ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థులు సమ్మెను కొనసాగిస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలోకూడా ముల్కీ నిబంధనల అమలును కోరుతూ విద్యార్థులు ఆందోళన సాగిస్తున్నారు.

ప్రభుత్వోపాధ్యాయ సంఘం తరఫున వరుసగా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎ. శ్యామసుందరరావు, శ్రీ ఎ. రామసుబ్బారావు, శాసనమండలి సభ్యులు శ్రీ పి రామబ్రహ్మంలతో కూడిన ఒక ప్రతినిధివర్గం కూడా నేటి ఉదయం ఢిల్లీ వెళ్ళింది.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీలో ప్రధానిని, ఇతర కేంద్ర నాయకులను కలుసుకొని, తెలంగాణా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ యూనియన్ తరఫున ఒక మెమొరాండం సమర్పిస్తుంది.

శ్రీ రామబ్రహ్మం ప్రకటన

శ్రీ రామబ్రహ్మం ఢిల్లీ బయలుదేరి వెళ్ళేముందు ఒక ప్రకటనచేస్తూ, ముల్కీ నిబంధనలపై సుప్రీం కోర్టు నిర్ణయంవల్ల ఏదో విపరీత పరిస్థితి ఏర్పడగలదని భావించ పలసిన అవసరం లేదని, దానిమూలంగా పరిష్కార సాధ్యం కాని సమస్య ఏదీ ఉత్పన్నం కాలేదని పేర్కొన్నారు.

1969 నాటి అఖిలపక్ష ఒప్పందం, ఆ తర్వాత బ్రహ్మానందరెడ్డి పరిపాలనలో వంతపించిన పరిణామాలు ముల్కీ నిబంధనల అమలును లక్షీకరించనేనని ఆయన ప్రకటించారు.

సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ఈ దోరణిని బలపరుస్తున్నదని ఆయన అన్నారు.

అందుచేత సుప్రీంకోర్టు నిర్ణయంవల్ల ఆగ్రహం చూపడం నిరర్థకవర్య అని శ్రీ రామబ్రహ్మం వ్యాఖ్యానించారు. ప్రస్తుత మంత్రి వర్గం రాజీనామా చేయాలని కొన్ని వర్గాలు కోరడం మరింత విడ్డూరమని ఆయన అన్నారు.

ఈ కోర్కెకు, సుప్రీంకోర్టు తీర్పు పరిణామాలకు ఎమాత్రం సంబంధంలేదని ఆయన ప్రకటించారు. ఇది క్లిష్టసమస్యాన్ని స్వప్రయోజనాలకోసం వినియోగించుకొనగోరే అభివృద్ధివిరోధకుల, ప్యూడల్, అసంతృప్తి వర్గాలలో జనించినదుద్దేశం కావచ్చునని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత మంత్రివర్గం ప్రారంభించిన ప్రగతిశీల చర్యలు చరిత్రాత్మకమైనవని, ప్రస్తుత మంత్రివర్గంవల్ల ప్రజలలో అసంతృప్తిని రేకెత్తించడానికి ప్రయత్నంచేయడమంటే సామాన్య మానవుని సంక్షేమంకోసం తలపెట్టిన పథకాలను నిష్ఫలం కావించడమే కాగలదని ఆయన హెచ్చరించారు.

ఇటి వినాదాలకు మోసపోరాదని యువతరానికి, ముఖ్యంగా ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

బందరు సమీపంలోని మంగినపూడి రేవుపట్ట యాత్రికుల విశ్రాంతి కేంద్రానికి ప్రారంభోత్సవం చేసినపిదప ప్రసంగిస్తున్న కేంద్ర వినోద యాత్రికశాఖ సహాయ మంత్రిణి శ్రీమతి సరోజిని మహిషి.

ఆసియా దేశాల మధ్య సమైక్యత, సహకారం

ఢిల్లీలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 3—

ఆర్థికంగా పటిష్టం కావడానికి స్వయం సమృద్ధి సాధించడానికి ఇతరుల దోపిడి నుంచి బయటపడడానికి ఆసియా దేశాల మధ్య సమైక్యత అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆసియా వాణిజ్య ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ నే డిక్కడ సూచించారు.

ఇతర ఖండాలకు వ్యతిరేకంగా కాక, తమ అభివృద్ధికి, ప్రపంచ సౌభాగ్యానికే దోహదంగా ఆసియా దేశాలు పరస్పరం సహకారంతో, ఐక్యతతో కృషి చేయాలని ఆమె అన్నారు.

సమైక్యత అంటే "ఆసియా ప్రాంతదురభిమాన అభివృద్ధికి, ప్రపంచ సౌభాగ్యానికే దోహదం"గా మారకూడదని ఆమె హెచ్చరించారు.

వర్తమాన దేశాల ఎగుమతులు ముఖ్యంగా ఆసియా దేశాల ఎగుమతులు క్షీణదశలో వున్నందున ఆమె ఆందోళన వెలిబుచ్చారు. ఈ పరిస్థితిని అరికట్టడానికి తర్కలు కైకొనాలని ఆమె అన్నారు.

సహాయం పేరుతో స్వల్పకాలిక లక్ష్యాల కోసం సంపన్న దేశాలు అనుసరిస్తున్న విధానాలను ఆమె విమర్శించారు. వర్తమాన దేశాలకు ప్రముఖం వాణిజ్యంలో మరింత ఎక్కువ అవకాశాలు వుండడానికి వీలుగా సంపన్న దేశాలు తమ వైఖరులను, విధానాలను మార్చుకోవాలని ఆమె సూచించారు.

అయితే, అట్టి పరిస్థితి వచ్చేవరకు చూస్తూ కూర్చొనకుండా వర్తమానదేశాల ప్రాంతీయ సహకారంతో వాణిజ్యం విస్తరణకు కృషిచేయాలని శ్రీమతి గాంధి అన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధనకు వాణిజ్యం ఒక మార్గమని, అందువల్ల ఇందులో పరస్పర ప్రయోజనాల అవసరాల గుర్తింపుకు అవకాశం వుంటుందని ఆమె అన్నారు.

ఇంతవరకు పేద దేశాలకు అవసరమైన వస్తువుల ఎగుమతికి, సంపన్న దేశాలకు అవసరమైన వస్తువుల దిగుమతికి వాణిజ్యం పరిమితమై వున్నదని, ఇప్పుడు ఈ పరిస్థితి మారాలని ఆమె అన్నారు.

సహాయం పేద దేశాల అభ్యున్నతికి, ఉత్పాదకతనదరింపుకు తోడ్పడవచ్చు. అయితే సహాయంచేసే దేశాల ఉద్దేశాలు అదర్శపూరితంగా వుండాలి. కాని స్వార్థపూరితంగా వుండరాదు" అని ఆమె వివరించారు.

వర్తమాన దేశాలమధ్య సాంకేతిక విజ్ఞానం పరస్పరం అందజేసుకొనడం అవసరమని ఆమె పేర్కొన్నారు.

సాంకేతిక విజ్ఞానం, సహాయం ముడిపెట్టడంవల్ల పెక్కుదేశాలు అభివృద్ధి చెందిన సాంకేతిక విజ్ఞానాన్ని పొందలేకపోతున్నాయని ఆమె అన్నారు.

వర్తమాన దేశాలు స్వావలంబన సాధించడానికి వీలుగా దాలీదు ప్రాంతీయ, అంతర్జాతీయ యంత్రాంగం వుండాలని ఆమె అన్నారు.

వర్తమాన దేశాలు సాంకేతిక విజ్ఞానాన్ని స్వీకరించడంలో వాతావరణ కాలుష్యం వంటి వాటిని నిరోధించడానికి ప్రయత్నించాలని ఆమె అన్నారు.

లోకం తీరు

"మన వీధిని కూడా టూరిస్టు ఆకర్షణలలో ఒకటిగా గుర్తిస్తే బాగుండును!"

పైన్స్, టెక్నాలజీ పెవిలియన్

న్యూఢిల్లీ, నవంబరు 3— ఆసియా వాణిజ్య ప్రదర్శనలో ప్రముఖంగా ఆకర్షించే విభాగం పైన్స్, టెక్నాలజీ పెవిలియన్.

కాంక్రీట్, ఉక్కుతో నిర్మించబడిన ఈ విభాగం దేశంలోని వివిధ కాస్త్రీయ, పారిశ్రామిక సంస్థల కార్యకలాపాలను వివరిస్తున్నది.

ట్రాంబేలోని సైరస్ రియాక్టర్ నమూనా పెవిలియన్ మొదట సెక్షన్‌లో అమర్చారు. అణు విద్యుత్ కేంద్రాల ఫొటోలను ప్రదర్శించారు.

ప్రదర్శనంలో బీహార్ పెవిలియన్ ప్రాచీన సంస్కృతిని, ఆధునిక ప్రగతిని సమానంగా చూపుతున్నది.

పాకిస్తాన్ వైఖరిపట్ల జగ్‌జీవన్‌రామ్ విచారం

న్యూఢిల్లీ, నవంబర్ 3—

జమ్మూ-కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపును పూర్తిచేసే సందర్భంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఇటీవల జరిగిన చర్చల గురించి నే డిక్కడ కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమీక్షించినట్టు తెలియవచ్చింది.

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇండియా వైఖరి గురించి వివరించారు.

పాకిస్తాన్ కాలయాపనచేసే ఎత్తుగడలను అవలంబించి, ప్రతిష్టంభన సృష్టించినందుకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ విచారం వెలిబుచ్చారు.

వచ్చే నెలలో ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్య చర్చకు రానున్న దృష్ట్యా ఒప్పందానికి పాకిస్తాన్ అవరోధాలు కల్పిస్తున్నదని ఇక్కడ అధికార వర్గాలు వ్యాఖ్యానించాయి.

టిక్కాఖాన్ తాజా లేఖ

కొత్త ప్రతిపాదన ఏదీ లేదట

న్యూఢిల్లీ, నవంబరు 3— వాస్తవాధీన రేఖ గుర్తింపు విషయంలో జనరల్ మానెక్‌షాకు పాకిస్తాన్ నియోగించిన టిక్కాఖాన్ తాజా లేఖలో నిష్టా, ఢిల్లీ ఒప్పందాలను ఆనవాళ్ళాత్మకంగా అమలుపరిచి మార్గాన్ని మూసివేయలేదని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

జనరల్ టిక్కాఖాన్ లేఖ నేడు అందినది. వాస్తవాధీనరేఖ గురించి పెనికిడాలని ఉపసంహరణ అలస్యంలేకుండా పూర్తి చేయడంవల్ల కొత్తగా కలిగిన అభిప్రాయాన్నిగాని లేదా అసలు ఆ విషయంవల్ల అనర్థమేగాని జనరల్ టిక్కాఖాన్ లేఖలో వ్యక్తం చేయలేదు.

ఆ లేఖను పరిశీలించి ప్రత్యుత్తరాన్ని త్వరలో పంపడం జరుగుతుందని అధికార్లు పేర్కొన్నారు.

జనరల్ మానెక్‌షా లేనందువల్ల ఆ లేఖ పరిశీలన పూర్తిగావడం సాధ్యంకాదు.

ఢిల్లీలో హనోయ్ రాయబారి

న్యూఢిల్లీ, నవంబర్ 3— ఇండియాలో ఉత్తర వియత్నాం ప్రథమ రాయబారిగా చువాన్ నిన్ వియమిటలయారు. ఈ విషయాన్ని నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఈ నెలలోనే ఆయన ఢిల్లీ రావచ్చునని రాష్ట్రమవుతున్నారు.

ఉత్తర వియత్నాం జూలైలోనే ఒక రాయబారిని నియమించింది. కాని ఆయన అనారోగ్యం వల్ల ఢిల్లీ రాలేకపోయారు.

హనోయిలో ఇండియా రాయబారిగా బర్‌గుంతా నియమితులయారు.

కేరళ ప్రభుత్వం తలపెట్టిన మూడు హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను అయిదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చగలమని కేంద్ర మంత్రి హోమీ దస్తూరు నిన్ననటు ఉపమంత్రి శ్రీ గోవిందన్‌నాయర్ ప్రకటించారు.

మెడికల్ కాలేజీల ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాలు 3 వ పేజీలో

కీలక ఘట్టంలో ఢిల్లీ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 3— సుప్రీంకోర్టు తీర్పువల్ల ఉత్పన్నమైన ముల్కీ నిబంధనల సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇక్కడ జరుగుతున్న ఉన్నత స్థాయి చర్చలు కీలక ఘట్టాన్ని చేరుకున్నాయి.

ఆంధ్ర, తెలంగాణా నాయకులు రెండవ అయిదు రోజులుగా చర్చలు జరుపుతున్నప్పటికీ, ఇంతవరకు వాటిలో ఏ మాత్రం అభివృద్ధి కానరాలేదు.

ఆంధ్ర ప్రాంతంనుంచి నల్గురు మంత్రులు సభ్యులు శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ ఎం. వాసేశ్వరరావు, శ్రీ అంజయ్య ప్రసాద్, శ్రీ వి. నరసింహారెడ్డి నే డిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపారు.

ఆంధ్రులు, ముఖ్యంగా రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్‌లోని వారికి తగురక్షణ, న్యాయం చేకూరే విధంగా సత్వర పరిష్కారాన్ని సాధించాలని వారు ప్రధానిని కోరారు.

(మిగతా 3 వ పేజీలో)

ముల్కీ నిబంధనలకు నిరసనగా ఆంధ్రప్రాంతం

పట్టణాలలో పూర్తి హర్తాళ్

విడుదల్లోలు, నవంబరు 3—

పొన్నూరు, నిడుదల్లోలులలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగింది. దుకాణాలు, హోటళ్ళు, పారిశ్రామిక సంస్థలన్నీ మూసివేశారు. ఆర్. టి. సి. సిటి బస్సులు నిలిచిపోయాయి. సినిమా హాలులలో మధ్యాహ్నం ప్రదర్శనలను రద్దుచేశారు.

పొన్నూరు, చుట్టుపట్ల గ్రామాలలోని 20 ఉన్నత పాఠశాలల, డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మె ప్రారంభించి నేటితో ఎనిమిది రోజులైంది.

సుమారు నాలుగు వందలమంది విద్యార్థులు, విద్యావంతులైన నిరుద్యోగులు, ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ, పొన్నూరు, నిడుదల్లోలులలో నేటి ఉదయం ఊరేగింపు జరిపి, పొన్నూరు సెంటర్‌లో "ముల్కీ నిబంధనల" కట్టను తగులబెట్టారు.

ఇంటూరులో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

ఇక్కడకు సమీపంలోని ఇంటూరులోని ఉన్నతపాఠశాలవద్ద, ముట్టూరులోని ఉన్నత పాఠశాలవద్ద ముఖ్యమంత్రి శ్రీ పి. వి. దిష్టి బొమ్మలను విద్యార్థులు తగులబెట్టారు.

రాజమండ్రిలో

రాజమండ్రి, నవంబర్ 3— రాజమండ్రిలో నేడు విద్యార్థుల విజ్ఞప్తి ననుసరించి ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సంపూర్ణ హర్తాళ్ జరిగింది. హోటళ్ళు, ప్రింటింగ్ ప్రెస్సులు మూసివేశారు. సిటీబస్సులు, సైకిల్ రిక్షాలు వీధులలో తిరిగడంలేదు. దుకాణాలు, వాణిజ్యసంస్థలు మూసివేశారు. సినిమా హాలులో మధ్యాహ్నం ప్రదర్శనలను రద్దు చేశారు. న్యాయవాదులు నేడు కోర్టులను బహిష్కరించినందున కోర్టులు మూసివేశారు.

రాజమండ్రి వాణిజ్యమండలి సభ్యులు శ్రీ ఎ. సి. వై. రెడ్డి అధ్యక్షతన సమావేశమై, విద్యార్థులు ప్రారంభించిన ముల్కీ వ్యతిరేక ఉద్యమాన్ని బలపరించాలని నిర్ణయించారు. హర్తాళ్ జరపాలని కూడా నిర్ణయించారు. ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని నినాదాలుచేస్తూ విద్యార్థులు పట్టణంలో ఊరేగింపు జరిపారు.

పెద్దాపురంలో హర్తాళ్

పెద్దాపురం, నవంబర్ 3 — ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నే డిక్కడ విద్యార్థుల విజ్ఞప్తి ననుసరించి సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

దుకాణాలు, హోటళ్ళు, సినిమా హాలులో అన్నీ మూసివేశారు. బస్సు సర్వీసులు రద్దు చేశారు. విద్యార్థులు ముల్కీ వ్యతిరేక నినాదాలుచేస్తూ ముఖ్యవీధులలో ఊరేగింపులు జరుపుతున్నారు. పరిస్థితి ప్రశాంతంగావుంది.

భీమవరంలో

భీమవరం, నవంబరు 3— భీమవరంలో నేడు ముల్కీ నిబంధనలపట్ల నిరసనగా సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

బస్సులు, రిక్షాలు, ఇతర వాహనాలు తిరగకపోవడంవల్ల వీధులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అన్ని దుకాణాలూ హోటళ్ళు, మూసివేశారు. ముల్కీ వ్యతిరేక నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఊరేగింపు జరిపారు. సినిమా హాలులలో మధ్యాహ్నంఆటలను రద్దు చేశారు. ఆర్. టి. సి. డిపో మేనేజరు 75 సర్వీసులను రద్దుచేశారు. రైలుబండ్లను కూడా విద్యార్థులు నిలుపుదల చేశారు.

బాపట్లలో బంద్

బాపట్ల, నవంబరు 3— బాపట్లలో నేడు పూర్తిబంద్ జరిగింది. పండుల షాపులు.

(మిగతా 3 వ పేజీలో)

ఏడేళ్ళనుంచి క్షీణిస్తున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

ఐదవ ప్రణాళిక పత్రంలో ప్రభుత్వం వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 3—

ప్రభుత్వ అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి 1965—66 వ సంవత్సరంనుంచి క్షీణిస్తున్నది.

అయిదవ ప్రణాళిక పట్ల అనుసరించతగిన వ్యూహంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రాన్ని తయారుచేసింది.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో 1964-65 వ సంవత్సరం ముఖ్యమైనదిని, ఆ సంవత్సరం వరకు ఆర్థికాభివృద్ధి కొద్దిపాటిగానే జరుగుతున్నా నిలకడగావుండేదనిఅభిప్రాయం వుంది.

అటు తరువాత సంవత్సరం నుంచి ఆర్థిక పరిస్థితి తగ్గిపోవడమో, ఎదుగు పొదుగు లేకుండా పోవడమో లేదా కొద్దిగా పెరగడమో జరుగుతున్నది గాని, అసలు 1964-65 వ సంవత్సరంనాటి స్థాయి రానే లేదట.

పెక్కు దురదృష్టకరమైన పరిస్థితులు కలయికవల్ల ఈవిచిత్రమైనపరిస్థితి ఏర్పడిందని, ఆ పరిస్థితులన్నీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశాయని వ్యూహపత్రంలో ప్రభుత్వం పేర్కొన్నది.

మాంద్యం, దరల పెరుగుదల, వరసగా దుర్భిక్షం ఏర్పడడం, దాదాపుగా ప్రతి సంవత్సరం రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలు వరదలకు గురికావడం, ప్రతి సంవత్సరం ఆర్థికంగా కష్టాలను ఎదుర్కోవడం ప్రధాన కారణాలని ప్రభుత్వం పేర్కొన్నది.

ఆ పత్రంలో ఇంకా ఇలా వుంది :

"అననుకూలమైన వాతావరణ పరిస్థితుల, ఫలితంగా వ్యవసాయోత్పత్తులు పడిపోవడం వల్లనే రాష్ట్ర ఆర్థిక పనితీరు చెప్పతిన్నాయి. అసలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా వ్యవసాయరంగంపై ఆధారపడి వుంది.

ఇరిగేషన్, విద్యుత్‌పథకాలు, కేంద్ర ప్రభుత్వం ఋణాలతో పథకాలు అమలు పరిచిన ఎత్తుకాలపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడంవల్ల ఋణభారం పెరిగిపోయింది.

పర్యవసానంగా ఆంధ్ర ప్రభుత్వం ఇప్పుడు చిత్తశుద్ధిలేకుండా పెనుకంజ వేయడమేకాక ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరడం మరింత విడ్డూరమని వీరు అన్నారు.

మంత్రులు ముల్కీ నిబంధనల అమలుపై తమ వైఖరిని దస్తీగ్రం చేయడానికి ముందు రాజీనామా చేయాలని లెజిస్లేటర్స్ కోరారు.

ముల్కీ నిబంధనలు అమలు చేయడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం తమ దౌర్బల్యతను విస్మరించి, కేంద్రానికి అప్పగించిందని వీరు ఆరోపించారు.

ఈ సంయుక్త ప్రకటన చేసిన వారిలో ఈక్రింది వారు వున్నారు: శ్రీ రామచంద్రరావు కల్యాణి, సి. రాజనరసింహ (మాజీ మంత్రులు) శ్రీయుతులు చిన్న పుల్లారెడ్డి, కె. రామచంద్రరావు, వి. రాజేశ్వర్, డి. వృత్రారెడ్డి, కె. మోహన్, పి. పిడిరమణయ్య, డాక్టర్ సి. పింగళి, ఎం. పున్నారెడ్డి.

"ప్రాంతీయ సంఘానికి సంబంధంలేని ఒప్పందం కూడదు"

పదిమంది తెలంగాణా లెజిస్లేటర్లహెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 3— ప్రాంతీయ సంఘంతో సంబంధంలేకుండా ముల్కీ సమస్య సంబంధించి తెలంగాణా ప్రజలపై ఏ ఒప్పందాన్ని అయినా నిర్బంధంగా రుద్దడానికి ప్రయత్నిస్తే తీవ్రమైన రాజకీయ పరిణామాలేకాక, అంతంలో న్యాయసంబంధమైన చిక్కులకు అవకాశమిచ్చినట్లు అవుతుందని తెలంగాణాకు చెందిన ఏడు మంది లెజిస్లేటర్స్ హెచ్చరించారు.

వీరిలో ఇరువురు మాజీ మంత్రులు కూడా వున్నారు.

వీరు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ, నేడు జరగవలసివున్న ప్రాంతీయ సంఘం సమావేశాన్ని రద్దు చేసినందుకు దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.

ముల్కీ నిబంధనలకు సంబంధించి న్యాయ రీత్యాగాని, రాజకీయంగా గాని ప్రాంతీయ సంఘానికే ఎక్కువ సంబంధం వున్నదని వీరు పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలను సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పీల్ గెలిచిన తరువాత ఏకపక్షంగా వ్యవహరించడం వింతగా వున్నదని వీరు అన్నారు. ప్రభుత్వం అప్పీల్‌కు వాయిదా వేసి ఆంధ్ర ప్రాంతం ఇప్పుడు చిత్తశుద్ధిలేకుండా వెనుకంజ వేయడమేకాక ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరడం మరింత విడ్డూరమని వీరు అన్నారు.

ఆంధ్రజ్యోతి

దీపావళి ప్రత్యేకానుబంధం

"ఆంధ్రజ్యోతి" దీపావళి పర్వ సందర్భంగా 5-11-72 తేదీ ఆదివారంనాడు ప్రత్యేకానుబంధంలో సహా ఎక్కువ పేజీలలో వెలువడుతుంది. మామూలుగా ఆదివారం అనుబంధంలో ప్రచురించే వ్యాసాలు కూడా దీనిలోనే చేరివుంటాయి.

వెల 20 పైసలు మాత్రమే.

1972 నవంబర్ 4 శనివారం
శ్రీ పరీధావినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ చతుర్దశి
చతుర్దశి: తె॥ 4–32 చిత్త: రా॥ 3–34
వర్జ్యం: ఉ॥ 9–52 నుంచి 11–38 వరకు

• • • •

1972 నవంబర్ 5 ఆదివారం
శ్రీ పరీధావినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ అమావాస్య
అమావాస్య: పూర్తి స్వాతి: పూర్తి
వర్జ్యం: ఉ॥ 11–45 నుంచి 12–36 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా, చైనా

ఇండియా, చైనాల మధ్య పదేళ్ల కిందటి ఉద్రిక్తత ఈ నాడు లేదు. ఆరేళ్ల కిందట చైనాలో సాంస్కృతిక విప్లవం మహోధృతంగా జరుగుతున్ననాటి ఉద్రిక్తత సయితం లేదు. అయినా, పదేళ్లనాడు రెండు దేశాలమధ్య బెడిసిపోయిన సంబంధాలలో వీసమైనా మార్పులేదు.

ఇటీవలి సంవత్సరాలలో ఇండియాపట్ల చైనా విద్వేషం కొద్దిగానైనా సడలినట్టు సూచనలు కనబడకపోలేదు. మనపట్ల దాని వ్యతిరేక ప్రచారం తీవ్రత తగ్గింది. అక్కడక్కడ దాని ప్రతినిధులు మన ప్రతినిధులతో కలిసి సంభాషిస్తున్నారు. పీకింగ్‌లో కొన్ని కొన్ని సందర్భాలలో మన దౌత్య ప్రతినిధులకు ఆహ్వానాలు అందుతున్నాయి.

ఇంతేకాదు. ఇంతకంటె స్పష్టంగా మొత్తం చైనా విదేశాంగనీతిలోనే, దాని అంతర్జాతీయ దృక్పథంలోనే పెద్ద మార్పులు ఇటీవలి సంవత్సరాలలో ప్రస్ఫుటమైనాయి. సాంస్కృతిక విప్లవం మహోధృతంగా సాగుతున్న రోజులలో చైనా దాదాపు అన్ని ప్రపంచ దేశాలతో గిల్లికజ్జాలు పెట్టుకున్నది. ఆ విప్లవానికి స్వస్తిచెప్పిన తర్వాత, తిరిగి అన్ని దేశాలతో మర్యాదపూర్వకమైన సంబంధాలను పెట్టుకొనడం ప్రారంభించింది. ప్రస్తుతం పీకింగ్‌లో బ్రిటిష్ విదేశాంగ మంత్రి పర్ అలెక్ డగ్లస్ హ్యూమ్‌తో చైనా నాయకులు జరుపుతున్న సంభాషణలు ఇందుకు ఒక ఉదాహరణ.

తనతో అంతకుముందునుంచి స్నేహ సంబంధాలు కలిగిన రాజ్యాలతోనే కాదు, ఆదినుంచి తాను ప్రబల శత్రువులుగా పరిగణిస్తున్న అమెరికా, జపాన్‌లతో అది సంబంధాలను పెట్టుకొనడం కూడా దాని విదేశాంగ నీతిలో వచ్చిన మార్పును సూచిస్తున్నది. ఇట్టి పెక్కుమార్పులను గమనించిన తర్వాతనే ఇండియా కూడా చైనాతో తన సంబంధాలను అభివృద్ధిపరచుకొనడానికి తగు వాతావరణం ఏర్పడి వుండవచ్చునన్న ఆశాభావానికి లోనైంది. కనుకనే, సంబంధాలను అభివృద్ధి పరచుకొనడానికి సిద్ధంగా వున్నామని ఇండియా నాయకులు చైనాకు పెక్కుసార్లు సూచనలు చేయడం కూడా జరిగింది. అయినా, ఈ సూచనలకు చైనానుంచి ఎట్టి సమాధానం ఇప్పటి వరకు రానేలేదు.

ఇండియాపట్ల సుముఖంగా వున్నట్టు ఆశ కల్పించడం, సంబంధాల అభివృద్ధికి ఇండియా తన సంసిద్ధతను వ్యక్తంచేయగానే దాన్ని తిరస్కరించడం—ఇదొక "వైసిస్ వజల్"గా పరిణమించింది.

చైనా విదేశాంగనీతిలో ఎంత పెద్ద మార్పులు వచ్చినా, ఒక విషయంలో మాత్రం ఎట్టి మార్పు రాలేదు. రష్యాను ఇప్పటికీ అది శత్రుదేశంగా పరిగణిస్తున్నది. చైనాకు ఒకప్పుడు ప్రథమ శత్రువు అమెరికా. ఇప్పుడు రష్యా.

అయినప్పుడు రష్యాతో మొదటినుంచి స్నేహసంబంధాలను, ఇటీవల మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్న ఇండియా స్నేహహస్తాన్ని చైనా తృణీకరించడం అబ్బురంకాదు. తనతో సాధారణ సంబంధాలను కోరితే, రష్యాతో స్నేహాన్ని ఇండియా విడనాడుకొనాలని చైనా కోరుతున్నదేమో తెలియదు. లేక ఇటీవల జపాన్ ప్రధాని తనాకా పీకింగ్ పర్యటన సందర్భంలో తమ పూర్వపు తప్పిదాలకు క్షమాపణ చెప్పుకున్నట్టు ఇండియా కూడా క్షమాపణ చెప్పుకొనాలని చైనా నాయకులు కోరుతున్నారేమో తెలియదు. ఈ రెండింటిలో దేనికీ ఇండియా సిద్ధపడకపోవడమే దాని ఉపేక్షభావానికి కారణం కావచ్చు.

మొన్న బ్రిటిష్ విదేశాంగ మంత్రితో సంభాషణల సందర్భంలో చైనా నాయకులు తమకు ఇండియాతో చర్చలకు అనువైన యంత్రాంగం లేనందుకు (ల్యాక్ ఆఫ్ కమ్యూనికేషన్) విచారం వ్యక్తపరచినట్టు ఒక వార్త తెలుపుతున్నది. తమ ఉభయ దేశాల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించ వలసిందిగా బ్రిటన్‌ను కోరినట్టు కూడా ఆ వార్త తెలుపుతున్నది.

ఢిల్లీతో పీకింగ్ సంభాషణలనే కోరితే అందుకు తగు యంత్రాంగం లేదనడం సర్వాబద్ధం. రాయబారుల స్థాయిలో కాకపోయినా, ఇప్పటికి కూడా ఉభయదేశాల మధ్య దౌత్య సంబంధాలున్నాయి. దౌత్య కార్యాలయాలున్నాయి. వీటిద్వారా పీకింగ్ ఢిల్లీకి తన అభిమతాన్ని ఎప్పుడు కోరితే అప్పుడు తెలియజేయవచ్చు.

లేక, బ్రిటన్ ద్వారానో, పరోక్ష దేశంద్వారానో మనతో సంభాషణలను చైనా కోరినా మనం అందుకు సందేహించ నక్కరలేదు. సరిహద్దు వివాదం ప్రస్తుతానికి పరిష్కారమైనా కాకపోయినా, మన ఆత్మగౌరవానికి భంగం లేనివిధంగా సాధారణ సంబంధాల పునరుద్ధరణకు మనం వెనుదీయ నక్కరలేదు.

ముఖ్యమంత్రులపట్ల విశ్వాస ప్రకటనకు లెజిస్లేటర్లపై ఒత్తిడి

ప్రతిపక్ష నాయకుని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3— రాష్ట్ర శాసనసభలో సోషలిస్టు డెమొక్రాటిక్ ప్రంట్ నాయకుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నేడొక ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వంపట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రకటనలు చేయవలసిందిగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన లెజిస్లేటర్లపై మంత్రులు ఒత్తిడి చేస్తున్నట్టు ఆరోపించారు.

శ్రీ నరసింహారావు నాయకత్వంపట్ల ఆంధ్రప్రాంతం ప్రజలకు విశ్వాసంలేదని ఆయన ప్రకటించారు.

ముఖ్యమంత్రిగా శ్రీ నరసింహారావును ప్రధాని నామినేట్ చేయడం జరిగిందని, ఆమెకు శ్రీ నరసింహారావుపై విశ్వాసం వున్నంతకాలం ఆయన పదవిలో కొనసాగగలరని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. ప్రజలు ప్రధానిపట్ల విశ్వాసం ప్రకటించడం జరిగిందికాని ముఖ్యమంత్రిపైన కాదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఉత్పన్నమైన పరిస్థితి తీవ్రత గురించి ఒక్కక్షణం కూడా ఆలోచించడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా లేరని శ్రీ రెడ్డి ఆరోపించారు. సమానమైన హక్కులు, అవకాశాల కోసం ఆందోళన జరుపుతున్న ఆంధ్రుల ఉద్యమాన్ని ముఖ్యమంత్రి అంక్యం చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

తెలంగాణా ఎం. ఎల్. ఎ. శ్రీ జి. భూపతి సూచన

హైదరాబాద్, నవంబర్ 3— నాయకులందరు ఢిల్లీ చర్చలకు స్వస్తిచెప్పి, ముల్కీ నిబంధనల అమలుకు పాటుపడవలసిందిగా కోరుతూ శాసన సభ్యుడు శ్రీ జి. భూపతి నేడొక ప్రకటన చేశారు.

తెలంగాణాలో ముల్కీ నిబంధనలను అమలుపరచి, రాజధానిని ఆంధ్ర ప్రాంతానికి తరలించి అర్కుడ ఉమ్మడికార్యాలయాలలో 12:9 నిష్పత్తిలో (జిల్లాల ననుసరించి) ఉద్యోగాలు కల్పించిన పక్షంలో ఉభయ ప్రాంతాల ప్రజలు సమ్మతించగలరని "తెలుగు ప్రజాపక్షం" సూచించింది.

అత్యున్నత స్థాయిలో పార్లమెంట్ సంప్రదాయాలు

అఖిలభారత విప్స్ సమావేశాలను ప్రారంభిస్తూ శ్రీ సత్యనారాయణ సిన్హా విజ్ఞప్తి

భోపాల్, నవంబర్ 3—

అత్యున్నతమైన పార్లమెంటరీ సంప్రదాయాలతో జాతి శీలాన్ని పెంపొందించాలని మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ సత్యనారాయణసిన్హా విజ్ఞప్తి చేశారు.

ఎనిమిదవ అఖిల భారత విప్స్ మహాసభలను నేడిక్కడ ప్రారంభిస్తూ పార్లమెంటులో, శాసనసభలలో ఆటంకాలు, అవరోధాలు కల్పించడంలో అసమ్మతి ప్రకటిస్తూ లోగడ తీర్మానాలు చేసినప్పటికి, సభా కార్యక్రమాల నిర్వహణకు అంతరాయం కలిగించే ధోరణి కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

పబ్బుడు గందరగోళం సృష్టించే పద్ధతిలో ప్రవర్తించినప్పుడు, దానివల్ల ప్రజలలో సభ గౌరవం పెరగబోదని 30 సంవత్సరాలపాటు పార్లమెంటులో కాంగ్రెస్ విప్‌గా పనిచేసిన శ్రీ సిన్హా వివరించారు.

పార్టీ ఫిరాయింపులు ఎక్కువ జరిగిన కాలాన్ని ఆయన మన పార్లమెంటరీ జీవితంలో అంధకారం అలముకున్న సమయంగా వర్ణించారు.

ఇటీవలి జనరల్ ఎన్నికలలో ఓటర్ల తీర్పు ఫలితంగా పార్టీ ఫిరాయింపు ధోరణి తగ్గగలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

పార్లమెంటరీ యంత్రాంగంపని విప్స్‌పై ఆధారపడివుంటుందని ఆయన అన్నారు.

విప్స్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన కర్తలుగా పనిచేయాలని ఆయన వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ లోగడ మద్రాస్‌లో జరిగిన విప్స్ సమావేశంలో పార్లమెంటరీ వ్యవస్థ నిర్వహణకు సంబంధించి 29 సిఫార్సులు చేయడం జరిగిందని చెప్పారు.

ఈ సిఫార్సుల అమలులో ప్రగతి సాధించడానికి చిత్తశుద్ధితో కూడిన కృషి కనబడుతున్నదని ఆయన చెప్పారు.

అయితే, ఇంకా చేయవలసింది ఎంతో వున్నదని ఆయన అన్నారు.

లెజిస్లేటర్స్ ప్రజాస్వామ్యం ప్రధాన మూలాలకు తగిన గౌరవం ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

లెజిస్లేటర్, నాన్ లెజిస్లేటర్ కార్యకలాపాలకు తగిన విధంగా వ్యవధి కేటాయించాలని ఆయన సూచించారు.

రాష్ట్రాలలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖలను ఏర్పాటుచేయాలన్న సూచనను పెక్కు రాష్ట్రాలు అమలు జరిపినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

ప్రభుత్వ పార్టీ విప్‌లు ప్రతిపక్ష పార్టీల విప్‌లతో సంబంధాలు కలిగివుండాలని ఆయన సూచించారు.

రెండు రోజుల సమావేశానికి దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఎనభై మంది విప్స్ హాజరయారు.

ఇండియా, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య జరిగిన శాంతి ఒప్పందం తూర్పు ప్రాంతం శాంతిస్థాపనకేకాక, రెండుజాతుల సిద్ధాంతం బూటకమని తేల్చివేసిందని శ్రీ రాజబహదూర్ అన్నారు.

సిమ్లా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు జరిపితే ఉపఖండంలో నూతన శకం ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

నవంబర్ ఏడున ఇండియా బంగ్లాదేశ్ అధికారుల చర్చలు

ఢాకా, నవంబర్ 3— ఢిల్లీలో నవంబర్ ఏకాదశ తేదీన ప్రారంభంకానున్న ఇండియా, బంగ్లాదేశ్ అధికార స్థాయి చర్చలలో ఉభయ దేశాల సంబంధాలను సమీక్షిస్తారు.

ఇండియా, బంగ్లాదేశ్‌ల పట్ల పాకిస్తాన్ వైఖరిని గురించి బంగ్లాదేశ్ గుర్రింపును హరికిస్తాన్ జాప్యం గురించి చర్చిస్తారని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

మార్చి 14వ తేదీన ఉభయ ప్రభుత్వాలు చేసిన సంయుక్త ప్రకటన ప్రకారం అనుసంధానపరి ద్వైపాక్షిక చర్చలు జరగవలసివున్నది.

కేరళ అసెంబ్లీ నవంబర్ రెండవ తేదీన కొద్దిసేపు చర్చ తర్వాత తన సంవత్సరం బిల్లును, స్థానిక పట్టణ సవరణ బిల్లును అమోదించినట్టు తిరువనంతపురం వార్త.

వస్త్రాల ఎగుమతికి కార్పొరేషన్

కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 3— మిల్లు వస్త్రాల ఎగుమతి నిర్వహణకు ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనను కేంద్రమంత్రివర్గం నేడు ఆమోదించినట్టు తెలుస్తున్నది.

ఎగుమతి అవకాశాలను వినియోగించుకొనడంలో ప్రయివేట్ వర్తకులు, పారిశ్రామిక వేత్తల వైఫల్యం దృష్ట్యా వస్త్రాల ఎగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనవున్నట్టు శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఇటీవల ప్రకటించారు.

ప్రభుత్వం ఎగుమతి దారులకు ప్రోత్సాహం కలిగిస్తూ పెక్కు వర్గాలు గైకొన్నప్పటికి పరిణామం ఆశాజనకంగా లేదని ఆయన అప్పుడు ప్రకటించి వున్నారు.

ప్రభుత్వం బ్రిటన్‌కు హెచ్చు మొత్తం ఎగుమతి చేయడానికి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ వుండగా వాణిజ్య వర్గాలవారు తాము అంగీకరించిన మొత్తాన్నే ఎగుమతి చేయలేకపోయారని ఆయనఅన్నారు.

వాతావరణ కాలుష్యం నిరోధక చర్యలు

సమితి సంఘం తీర్మానం

న్యూయార్క్, నవంబర్ 3— వాతావరణ కాలుష్యం నిరోధానికి కృషిచేసే ఐక్యరాజ్యసమితి సెక్రటేరియట్ ఏర్పాటును సంబంధించి సమితి ఆర్థిక వ్యవహారాల సంఘం గత రాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 115 దేశాలు ఓటుచేయగా, వ్యతిరేకంగా ఎవరు ఓటుచేయ లేదు. తొమ్మిదిమంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

వాతావరణ కాలుష్యం నిరోధక కార్యక్రమాల నిర్వాహకమండలిని కూడా ఏర్పాటుచేయడానికి ఈ తీర్మానంలో సూచించారు.

ఈ ముసాయిదా తీర్మానాన్ని ఇప్పుడు జనరల్ అసెంబ్లీ ఆమోదించవలసి వుంది.

అసియాలో సమష్టి భద్రతకు కృషి

రష్యా సహకరించగలదని జనరల్ అసెంబ్లీలో మాలిక్ వివరణ

న్యూయార్క్, నవంబర్ 3— ఆసియాలో సమష్టి భద్రత పాదించడానికి జరిగేకృషిలో సహకరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఐక్యరాజ్యసమితిలో సోవియెట్ ప్రతినిధి మాలిక్ నిన్న జనరల్ అసెంబ్లీలో చెప్పారు.

బలప్రయోగం తగ్గించాలని, అణ్వాయుధాల వినియోగంపై శాశ్వత నిషేధం విధించాలని ఐక్యరాజ్య సమితిలోని సర్వ దేశాలను కోరవలసిందిగా సూచించే సోవియెట్ ప్రతిపాదనపై చర్చను ప్రారంభిస్తూ ఆయన చెప్పారు.

ఐక్యరాజ్య సమితి ఈ మేరకు చేసే సూచనను భద్రతా సంఘం ఆమోదించాలని ఆయన అన్నారు.

ప్రేమోరి శిఖరం అధిరోహణకు ఫ్రెంచ్ బృందం ప్రయత్నం

జమ్మూ, నవంబర్ 3— హిమాలయాలలో ప్రేమోరి శిఖరం అధిరోహించడానికి ప్రయత్నిస్తున్న ఫ్రెంచ్ పర్వతారోహక బృందం వాతావరణం పరిణేనందున తమ మొదటి ప్రయత్నంలో విఫలం చెందినట్టు నేపాల్, విదేశాంగశాఖ ప్రకటించింది.

అయితే శిఖరం అధిరోహించడానికి మరొక ప్రయత్నం చేయాలని ఫ్రెంచ్ బృందం నిర్ణయించినట్టు వెల్లడించారు.

బరోడాలో అగ్నిప్రమాదం

ముగురి దుర్మరణం

బరోడా, నవంబర్ 3— ఇక్కడ గత రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో ముగురు మరణించారు. 60 బాణాసంచా దుకాణాలు తగులబడినవి.

సుమారు ఆరుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

అగ్నిమాపకదళంవారు మూడు గంటల సేపు పోరాడి మంటలను ఆర్పివేశారు.

"విదర్భబంధ్"

నవంబర్ 20వ తేదీన

నాగపూరు, నవంబరు 3— మహావిదర్భ రాజ్య సంఘర్షసమితి నవంబరు 20వ తేదీన ఇక్కడ మహారాష్ట్ర శాసనసభల శీతాకాల సమావేశం ప్రారంభమయ్యేలోపున విదర్భ బంద్ జరపాలని నిన్న విజ్ఞప్తి చేసింది.

విదర్భప్రాంతం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమైనదన్న ఆరోపణపై ఇక్కడ శాసనసభ సమావేశం జరిగనీయ రాదని కొన్ని ప్రతిపక్షాలు ఇదివరకే కోరాయి.

కేరళ ధాన్యాగారంగా ప్రసిద్ధి పొందిన కుట్టనాడ్ ప్రాంతంలోని మారాండం అనే గ్రామంలో నవంబర్ ఒకటవ తేదీన వరి పొలంలో పిడుగు పడగా ఇద్దరు కూలీలు దుర్మరణం చెందినట్టు అలెప్పీ వార్త.

జనవాక్యం

"హిందూ ఈథాస్"

సుధాయాదాస్ గుప్త రచించిన "హిందూ ఈథాస్" పుస్తకంపై నమీక్ష గత ఆదివారం సంచికలో మీ సంపాదకీయ వ్యాసంలో అందించినందుకు మీకు నా ధన్యవాదాలు.

మనసంఘం మూఢనమ్మకాలతో దురాచారాలతో నిండుతున్నది. వీటిని విడనాడితేనే మనం ప్రగతిపథంలో పోవడానికి అవకాశం వుంటుంది. అదే సంచికలో శ్రీ జె. వీరస్వామిగారి "నానాటికి పెరిగిపోతున్న మూఢ విశ్వాసాలు" అనే విమర్శన వ్యాసం దీన్ని తేటతెల్లచేస్తూంది. దురాచారాలను, మూఢనమ్మకాలను పారద్రోలడానికి మీరు చేస్తున్నకృషి ప్రశంసనీయం. ఈ కృషి ఆంధ్ర ప్రజానీకంలో మార్పు తెస్తుందని భావిస్తాను.

ఈ సందర్భంలో మీ కొక మనవి— మీ పత్రికలో రోజూ రాశిఫలాలికి ఒక అరకాలం. ప్రతి ఆదివారం పురూడు మూడు కాలాలు వ్యాఖ్యచేస్తున్నారని నా భావం. రాశిఫలాలు, జ్యోతిషం మూఢనమ్మకాలలో ముఖ్యమైనవి. వాటిని ప్రచురించినందున మూఢనమ్మకాలను ప్రోత్సహించినట్టవుతుంది. కాబట్టి వాటిని ప్రచురించడం ఇకమీదట మానివేస్తారని నేను భావిస్తాను. ఆ విధంగా తెలుగు పత్రికలకు మీరు మార్గదర్శకులవుతారని భావిస్తాను.

వి. సునందాదేవి,
జగ్గయ్యపేట

మీరు అక్టోబరు 29వ తేదీన వ్రాసిన "హిందూ ఈథాస్" అనే సంపాదకీయ వ్యాసంలో కొంత సత్యమున్న చాలావాటిలో ఏకీభవించలేము. ఈ నాటికి కూడా దేశం నైతికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉండటమే కారణం ఈ 'హిందూ ఈథాస్' ప్రభావమని ఆరోపించడం అంత సమంజసంగా లేదు. ఇందుకు పేర్కొన్న 11 కారణాలలో మొదటిది 'మార్పుఅంటే భయం' అనునది తప్ప మిగతావి నేడు కూడా ప్రతిమతాన్ని, ప్రతి సంస్థనూ పీడిస్తున్న రుగ్మతలే. ప్రతి కారణాన్నిగురించి సోదాహరణంగా ఇవ్వడ పేర్కొనడం స్థలాభావంవల్ల వీలుకాదు. పైగా జాతి నిరక్షరతంగా మనుగడ సాగించడానికి వీటిలో కొన్ని బలీయమైన సెంటిమెంట్సుగా కొంతవరకు తోడ్పడుతాయి. కాని వీటిని విస్మరించకపోవడం జాతి ప్రగతికి ఆటంకం అనడం హేతుబద్ధానికి నిలబడేని సత్యం.

వి. ఆర్. నారపురెడ్డి,
కపిలేశ్వరపురం

"తొందరపాటు తగదు"

తెలంగాణా జిల్లాలలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను విడుగుపాటుగాను, తెలంగాణా ఉద్యోగులకు పదవీప్రమోషనుగాను ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు ఇచ్చినవెంటనే ముల్కీ నిబంధనలను వెంటనే అమలుజరపాలని తెలంగాణావారు, అమలు జరపవద్దని ఆంధ్ర ప్రాంతంవారు ప్రకటనలు చేస్తున్నారు.

ఉపాధి అవకాశాలు పెరగగలవని, కొంతమంది విరుద్యోగులకు ఉద్యోగాలు లభించగలవని తెలంగాణావారు ముల్కీ నిబంధనలను అమలుచేయమని కోరుతున్నారు. తెలంగాణాలోను, పరిపాలనలోను తమ ఆధిక్యత నశించగలదని ఆంధ్రులు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎంప్లాయ్‌మెంట్ రూల్సును హైకోర్టు కొట్టివేసినప్పుడు తెలంగాణావారు ఎటువంటి వివాదాన్ని సృష్టించలేదు. నిజానికి వారు తమ ఉద్యమాన్ని విరమించి, ప్రధాని సూచించిన సూత్రాలను అంగీకరించారు. ఆంధ్ర ప్రాంతం నాయకులు ఉద్రిక్తతను రెచ్చగొట్టే ప్రకటనలు చేయడమే కాకుండా, ఒకవేళ ముల్కీ నిబంధనలను అమలుచేస్తే వాటిని వ్యతిరేకించగలమని ప్రభుత్వాన్ని బెదరించే పరకు వారు వెళ్ళారు. ఇది నిజంగా చాలా విచారకరమైన పరిణామం. సమైక్యతా సిద్ధాంతాన్ని ఎవరూ కాదనడం లేదు. అయితే, న్యాయస్థానాల తీర్పులను అమలు చేయడంద్వారా, ప్రజల హక్కులను పరిరక్షించడంద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుంది. ప్రజలలోని ఒక వర్గానికి ప్రయోజనరహితంగావుంటే సమైక్యతగాని, సహజీవనంగాని వుండవు. ఒకవేళ ఈ రకమైన ముప్పులో ఏదైనా చేసినా, అవి అక్రమం, దోచుకొనడం అవుతుందే కాని, సహజీవనం అనిపించుకోదు. ఇటువంటి ప్రాథమిక సూత్రాలను మరచినట్టు కానవస్తున్న నాయకులు సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారు. అనవసరంగా విద్యార్థులను ఇందులోకి లాగుతున్నారు. ఇటువంటి ఉద్యమమే తెలంగాణా వైపునుంచి కూడా రేగి ఆవిర్భవించవచ్చు. అందులో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుంది.

ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందువల్ల వాటిని అమలుచేయడంద్వారానే ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేకూర్చగలదు. లేనిపక్షంలో రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కారమార్గం కాగలదు. సమైక్యతను కొనసాగించాలంటే, ముల్కీ నిబంధనల అమలు విషయంలో తన నిర్ణయాన్ని వెంటనే ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు గైకొనాలి. తెలంగాణాలో స్థిరపడిన ఆంధ్రులు హక్కులకూ కూడా దెబ్బతిన కుండ ప్రభుత్వం ప్రకటించవలసి వున్నది. ఆంధ్ర ప్రాంతంవారు గైకొనే ఏ తొందరపాటు చర్య అయినా తెలంగాణాలో స్థిరపడిన వారి సోదరులకు అపార నష్టం కలిగించవచ్చు.

సి. ఎస్. రామచంద్రమూర్తి,
మాజీ అధ్యక్షుడు,
ఆంధ్ర ఎన్. జి. ఓ. ల సంఘం, వరంగల్.

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

శాంతి సౌఖ్యాలకు మార్గాలు

ఇది పౌర్వత్యవాద యుగం; కాగా, ఇది అంతర్జాతీయ యుగమని కూడా చెప్పవచ్చు. తమ వ్యక్తిగత జీవితం దగ్గర నుంచి ప్రపంచ భవితవ్యం వరకు ప్రజలు ప్రతి విషయంలోను ఆందోళనపడుతున్నారు; శాంతి సౌఖ్యాలకోసం ప్రజలు నిరంతరాన్వేషణ జరుపుతున్నారు.

ఈ అన్వేషణలో ప్రజలకు తోడ్పడడానికి పలువురి గ్రంథాలు రచించబడుతున్నాయి. వీటిలో సమకాలీన ప్రచురణ పొందిన మూడు పుస్తకాలను ఓరియంట్ పేపర్ బ్యాక్స్ (హిందీ పాకెట్ బుక్స్, ఢిల్లీ–32) ప్రజలకు చౌక ధరలకు అందిస్తున్నారు.

అవి— "ది కాంక్వెస్ట్ ఆఫ్ పవర్టీ (వెల: నాలుగు రూపాయలు). రచయిత: బిరిజో చ్యాబ్ హార్పిసెట్; "ది ఆర్ట్ ఆఫ్ రిలాక్స్ హాపినెస్ (వెల: అయిదు రూపాయలు). రచయితలు: నార్మన్ విన్సెంట్ పీల్, స్కీలీ బ్లాంటన్; "స్టే ఎలైవ్ అల్ యువర్ లైఫ్" (వెల: అరు రూపాయలు) రచయిత: నార్మన్ విన్సెంట్ పీల్.

ఈ రచయితలు విస్తృతమైన, విభిన్నమైన అనుభవ విజ్ఞానాల ప్రాతిపదికగా పవిత్రవంతమైన సలహాలు, అవరణయోగ్యమైన సూచనలుగల ఈ గ్రంథాలు అందోళనను అధిగమించి, ఆనందాన్ని అనుభవించి, పవిత్రమైన, అర్థవంతమైన జీవితం గడపవలసినవారికి ఎంతో ఉపయుక్తమైనవి.

కాగా, పండిట్ అశోక్ ఓరియంట్ రచించిన ఓరియంట్ పేపర్ బ్యాక్ గ్రంథం "పామిస్ట్రీ ఫర్ ఆల్" ఎంత వరకు ఉపయోగకరమని విషయంలో మా సందేహాలు మారున్నాయి. "జ్యోతిష శాస్త్రం ఒక శాస్త్రమే అయితే, అది సందేహాస్పదమైన ప్రాదాన్యతగల శాస్త్ర"మని గాంధీజీ అన్నారు. ఇది సాముద్రిక శాస్త్రానికి కూడా వర్తిస్తుంది.

భవిష్యత్తులో రాబోయే మంచిని గురించి మానవుడు ముందే తెలుసుకోగలిగితే, దానివల్ల కలిగే సంతోషం తగ్గిపోతుంది. అదే విధంగా భవిష్యత్తులో సంభవించే చెడు ముందుగానే తెలిస్తే, మానవుడు రెట్టింపు దాడుకులోనౌతాడు. జ్యోతిష్కులు, సాముద్రిక శాస్త్రవేత్తలు చెప్పే జోస్యాలు సాధారణంగా తప్పుతూనే వుంటాయి.

ఓరియంట్ పేపర్ బ్యాక్ వారి మరొక గ్రంథం "ఏ హ్యాండ్ బుక్ ఫర్ ది హౌస్ లైఫ్" (వెల అయిదు రూపాయలు.) దాన్ని వ్రాసిన వాడు ప్రేమ్ పి. భల్లా. ఇది గృహ నిర్వహణకు చక్కగా తోడ్పడే ఉత్తమ గ్రంథం.

సుందర్‌లాల్ గ్రంథం

పండిట్ సుందర్ లాల్ వ్రాసిన "హూ ఇండియా లాస్ట్ పూర్ ప్రేమం" అన్న గ్రంథానికి తరువాతి గ్రంథం వెలువడింది. "బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" (పాపులర్ ప్రకాశన్, 35–సి. కాల్డేర్ రోడ్డు, బొంబాయి–34 డబ్ల్యువి. వెల 36 రూపాయలు) అన్న ఈ గ్రంథం మరాఠాయుద్ధంతో ప్రారంభమై, 1858 వరకు జరిగిన చరిత్రను వివరిస్తున్నది.

కొత్తగా ఇంగ్లీషులోనికి అనువదింపబడిన పండిట్ సుందరీ లాల్ గ్రంథం మొదట 1929 లోనే వెలువడింది. మొదట హిందీలో ప్రచురింపబడినప్పుడు, దాన్ని వెలువడిన వాలుగురోజులలోనే ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. హిందీలో ఉత్తమ గ్రంథంగా పరిగణింపబడిన దీన్ని ప్రజాబాహుళ్యం ఆదరించగలదని అశించవచ్చు.

రాశిఫలం

4–11–1972 శనివారం

శ్రీ పరీధావి ఆశ్వయుజ బహుళ చతుర్దశి శనివారం. చిత్తానక్షత్రం. ఏపనీ కొత్తగా ప్రారంభించడానికి మంచి రోజుకాదు. నరకచతుర్దశి పర్వదినం. రైతులకున్ను అట విరుపురోజు.

మేషం: ప్రోత్సాహకరమయిన రోజు అనడానికి వీలులేదు. ఆప్తుల ఆనారోగ్యపు చిక్కులు తగ్గగలవనే ధైర్యం కొంతవస్తుంది. డబ్బు ఇబ్బందు లెక్కువ. అయినా దుబారా ఖర్చులు మానడు.

వృషభం: యోగప్రదమయినరోజు. కొద్దిరోజులనుంచి వుంటున్న చిక్కులు పరిష్కారానికి వస్తవి. అనీ.డబ్బు సంపాదించుకొంటాడు. ధర్మ, సంఘ కార్యాల బాధ్యతలు పైనపెట్టుకొంటాడు.

మిథునం: ఆప్తుల విమిత్తం డబ్బు బాగా ఖర్చుపెడతాడు. విందులు, వినోదాలు అనుభవిస్తాడు. సంఘంలో ప్రకాభిమానం సంపాదిస్తాడు. గానం, కవిత్వంవంటివాటివల్ల పేరుపొందుతాడు.

కర్కాటకం: డబ్బు విషయంలో ఎంతో జాగ్రత్తగా వుండాలని అనుకొంటూ, మోసపోయి, తరువాత ఏడ్చిస్తాడు. సహాయం చేస్తామన్న పెద్దమనుష్యులు సహాయం చేయరు.

సింహం: జరిగిపోయిన నష్టకష్టాలను మనస్సులో పెట్టుకొని, ఇకమీద నడవవలసిన దారిని గురించి ఆలోచించి జాగ్రత్తపడండి. కలహించవద్దు. డబ్బు దుబారా చేయవద్దు.

కన్య: వ్యవహారపు సమస్యలు, కుటుంబపు సమస్యలు ఎక్కువ. అయితే, జాగ్రత్తగా, రచ్చకెక్కకుండా, శ్రమతో విడుదు వస్తారు. విందులు, వినోదాలు జరుపుతారు.

తుల: ఈ రోజు చాలా హుషారుగా ఉండాలి. ఉపకారం చేయవలసినవారు వల్లగా ఉపకారం చేస్తారు. ఈ రోజు డబ్బు సమస్య లెక్కువ. బంధువుల తాకిడి ఉంటుంది.

వృశ్చికం: నష్టపడ్డామనుకొన్న డబ్బు, వస్తువులు శ్రమలేకుండా చేతికి వస్తవి. యంత్రాలు, పుస్తకాలు కొంటారు. తగాదాలు తలయెత్తితే సూచనలు కనబడుతవ

ముల్కీ సమస్యపై క్లిష్టదశకు చేరిన ఢిల్లీ చర్చలు

కొన్ని అంశాలపై ఆంధ్ర, తెలంగాణా మంత్రుల మధ్య ఏకీభావం కుదరలేదట

న్యూఢిల్లీ, నవంబరు 2—

ముల్కీ నిబంధనలను ధ్రువీకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఉత్పన్నమైన సమస్యను పరిష్కరించడానికి ఇక్కడ రాష్ట్ర మంత్రుల మధ్య జరుగుతున్న చర్చలు నేడు అత్యంత క్లిష్టదశకు చేరుకొన్నట్టు అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇతర ఆంధ్ర నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో నేడు చర్చలు జరపగలరని ఢిల్లీ నుంచి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి తెలియజేస్తున్నారు.

మూడురోజులపాటు సంప్రతింపులు జరుపుకొన్న తరువాత ఆంధ్ర, తెలంగాణా మంత్రులు కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రివి నేటి సాయంత్రం కలుసుకొన్నారు.

కొన్ని అంశాలపై తమకు ఏకీభావం కుదరని స్థితిని వారు తెలియజేసినారట.

ఆంధ్ర, తెలంగాణా మంత్రులు చెప్పినది విన్న తరువాత ఈ అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరపడంకంటె కొంత మంది మాత్రమే చర్చించడం మంచిదని మంత్రి శ్రీ మీర్దా సంహాఇచ్చారు.

ఉపసంఘం నియామకం

కేంద్రమంత్రి ఇచ్చిన సలహా ప్రకారం ఆంధ్రనుంచి ఇద్దరు, తెలంగాణానుంచి ఇద్దరు మంత్రులతో ఒక ఉపసంఘం ఏర్పడింది.

ఆ ఉపసంఘంలో ఆంధ్ర ప్రాంతం నుంచి శ్రీ కాసాని వెంకటరత్నం, శ్రీ పి. జనిరెడ్డి; తెలంగాణానుంచి శ్రీ జి. రాజారామ్, శ్రీ ఎం. మానిక్‌రావు సభ్యులుగా వున్నారు.

ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు 5, 6. తేదీలలో హైదరాబాద్ తిరిగి రాగలరని అనుకుంటున్నారు.

చిక్కులలో పడిన ఆంధ్ర మంత్రులు

రాజకీయ పరిశీలకుల సమాచారం ప్రకారం ఆంధ్ర మంత్రులు ఎటూ తేల్చుకోలేని పెద్ద చిక్కులలో పడ్డారట.

తెలంగాణా వారికి ఉద్యోగాల విషయంలో ముల్కీ నిబంధనల రూపంలో చట్టబద్ధమైన హామీలు వుండగా ఆంధ్రప్రాంతం నుంచి వచ్చినవారికి అటువంటివి ఏమీలేవు.

ఆంధ్రలో ఇండియాలోని ఏ పౌరుడైనా ఉద్యోగంకోసం దరఖాస్తు చేయవచ్చు. అతని దరఖాస్తును అర్హతం ప్రాతిపదికపై పరిశీలించాలి. అయితే తెలంగాణాలో ఉద్యోగానికి అభ్యర్థి పుట్టుకతోగాని లేదా నివాస రీత్యాగాని ముల్కీ అయి తీరాలి.

పరిష్కారం బాధ్యత ఉప సంఘానికి అప్పగింత

ఈఅంశంపై రాజ్యాంగంమీదనుకున్నదే సమస్య పరిశీలనలో వుంది. తెలంగాణా వారికి పలానా అంధ్రులకు ఆంధ్రలో అటువంటి రక్షణ కల్పించడానికి వీలులేదు. ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి ఏదైనా ఒకశాంతిక అవసరం. ఈ బాధ్యత ఉపసంఘానికి అప్పగించారు.

తెలంగాణాపక్షం వైఖరి

తెలంగాణాపక్షం "ఇచ్చి పుచ్చుకోవడానికి" సిద్ధంగావుంది.

మంత్రుల కమిటీ లేదా కేంద్ర నాయకులు కల్పించే ఎటువంటి హామీలకు అయినా తమకు అభ్యంతరం లేదని ప్రధాని ఇందిరకు, శ్రీ చవాన్‌కు, శ్రీ మీర్దాకు తెలంగాణా మంత్రులు చెప్పినట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రాంతానికి రాజ్యాంగ రక్షణ లేదట

ఆంధ్రప్రాంతం ప్రజలకు రాజ్యాంగ రక్షణకల్పించడం సాధ్యంకాదుకనుక ముల్కీ నిబంధనలను ఎంతకాలం కొనసాగనీయాలి అన్న అంశం మాత్రమే సమస్య అయింది.

రెండు పక్షాలలో ఆశాభావం

సమస్య ఇంత తీవ్రంగా వున్నా రెండు వైపులా ఆశాభావం ద్యోతకమైంది. రెండు ప్రాంతాలనుంచి విద్యార్థులు, ఎన్.జి.ఓ.ల ప్రతినిధులు ఇక్కడకువచ్చారు. తర్కులలో నాయకులకు వారు తోడ్పడుతున్నారు.

"అత్యంత సుహృద్భావ పూరితమైన వాతావరణంలో ప్రతినిధివర్గాలు ఈ సమస్యపై తమలో తాము చర్చించుకొంటున్నాయి.

ఒప్పందంపై తక్షణమే సంతకాలు

పారిస్ చర్చలలో హానోయ్ విజ్ఞప్తి

పారిస్, నవంబర్ 2— ప్రెసిడెంట్ నిక్సన్ సంహాదారు డాక్టర్ హెన్రీ కిసింజర్. ఉత్తర వియత్నాం పొలిట్ బ్యూరో సభ్యుడు లీడర్‌థోలు దూపొందిన శాంతి ఒప్పందంపై వెంటనే సంతకాలు జరగాలని నేడిక్కడ జరిగిన శాంతి సంప్రతింపులలో హానోయ్ తిరిగి విజ్ఞప్తి చేసింది.

డాక్టర్ కిసింజర్, థోల మధ్య మరొక సమావేశం విడువయోగమని తాము భావిస్తున్నట్టు ఉత్తర వియత్నాం ప్రతినిధి గుయెన్ మిన్ విదే స్పష్టంచేశారు.

అయితే అట్టి సమావేశం జరగాలన్న ప్రతిపాదనను ఆయన పూర్తిగా త్రోసిపుచ్చలేదు.

ప్రెసిడెంట్ థియాను అమెరికన్‌లు ఈ ఒప్పందాన్ని భగ్నంచేయడానికి వివిధమైనదంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

అమెరికా ప్రతినిధి ప్రసంగం

అమెరికా ప్రతినిధి విలియమ్‌పోర్టర్ ఈ సమావేశంలో మాట్లాడుతూ శాంతిసాధనకు హెచ్చు అవకాశాలున్నాయి. మిగిలిన సమస్యను సత్వరమే పరిష్కరించుకోవలసివున్నదని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో పట్టణాలలో హర్తాళ్

(1 వ పేజీ తరువాయి)

లోని హోటళ్లు మాత్రం తెరిచారు. సినిమా హాలులను మూసివేశారు. ఆర్. టి. సి. బస్సులు, ప్రయివేట్ బస్సులు, సైకిల్ రిక్షాలు వీధులలో తిరగడంలేదు. అన్ని చేతి వృత్తుల వారు బంద్‌లో పాల్గొన్నారు.

ముల్కీ నిబంధనలను వ్యతిరేకంగా వినాదాలుచేస్తూ విద్యార్థులు ఊరేగింపు జరిపారు. రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నప్పటికీ, అన్ని ఖాళీగావున్నాయి, రైల్వే స్టేషన్‌కు, బ్యాంకుల వద్ద సాయుధ పోలీసు కాపలా ఏర్పాటు చేశారు.

విద్యార్థుల కోర్కెననుసరించి మునిసిపల్ కార్యాలయాన్ని మూసివేశారు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

గత మంగళవారంనుంచి వ్యవసాయ కళాశాల హాస్టల్‌ను మూసివేశారు. తమ శీలదారు శ్రీ ఏ. పావయ్య, పోలీసుసర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సోమశేఖరరావు గట్టిబందోబస్తు ఏర్పాటుచేశారు.

నిడదవోలులో విద్యార్థులచే నిరశన దీక్షలు

నిడదవోలు, నవంబరు 3— నిడదవోలు డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు శ్రీ ఎం. అమృతరావు, శ్రీ ఎస్. రవికుమార్ ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నేడు అంబలవారీ నిరశనదీక్ష ప్రారంభించారు. జూనియర్ కళాశాల ఎదుటగా ప్రత్యేకంగా నిర్మించిన పెండాలలో వీరు నిరశనదీక్ష ప్రారంభించారు.

పాలనా యంత్రాంగంలో సంస్కరణలు

అర్థశాస్త్ర నిపుణుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 2— ఉపాధి సంక్షేమ కార్యక్రమాలను అమలుపర్చే కార్యాలయాలు, పాలనా యంత్రాంగాన్ని తీవ్రంగా పునర్నిర్మించకుండా కేవలం పెట్టుబడులను పెంచుకొంటూపోతే నిరర్థకం కాగలదని అయిదవ ప్రణాళికా వ్యూహపత్రంపై కొందరు అర్థశాస్త్ర నిపుణులు ఒక మెమోరాండంలో పేర్కొన్నారు.

గాంధి శాంతి సాధన సంస్థ సంహారను పురస్కరించుకొని వివిధులు ఆ పత్రంలో అలావివరించారు.

తీవ్రమైన సంస్కరణ భావాలుం చట్టాలను, గ్రామీణ కార్యక్రమాలను అమలు జరపడానికి వాటికి సంబంధించిన సంస్థల విధి నిర్వహణను ఎవిత్ర కార్యం భావించాలని నిరుపేదలకుకూడా న్యాయం లభించడానికి ప్రజలు ప్రత్యేగ్రామంలోను స్వయంపాలన కార్యాచరణ సంహాను నెలకొల్పాలని వారు సూచించారు.

రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధి అవశ్యకత

కర్నూలులో మంత్రి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబరు 3— రాయలసీమలో పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని, హైదరాబాద్‌లోను, చుట్టుపట్ల 350 కోట్ల రూపాయలను పరిశ్రమలపై పెట్టుబడి పెట్టడం జరిగిందని, ఈ ప్రాంతాలలో పరిశ్రమల విషయంలో అభివృద్ధి లేకపోవడం విచారకరమని మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నే డిక్కడి చెప్పారు.

ఆరు లక్షల రూపాయల ఖర్చుతో అరుణ పద్మిలపై విస్తరించిన రవి ఆయిల్ మిల్లుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సంజీవయ్య, వాణిజ్యాభివృద్ధికరణతో కర్నూలు జిల్లాకు రెండు కోట్లు కేటాయించారని, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రారంభించకపోవడం విచారకరమని అన్నారు.

రవి ఆయిల్‌మిల్స్ భాగస్వామి శ్రీ వి. జి. ఎల్లయ్య స్వాగతం చెప్పారు.

రాష్ట్రీయ విద్యుత్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ శ్రీ శంకర్‌జీ మోటార్లకు స్విచ్ నొక్కి ప్రారంభించారు.

కర్నూలు వెంకటరమణా సహకార గృహనిర్మాణ సంస్థకు 36 లక్షల రూపాయలతో నిర్మించిన ఎంపిడిం ఆవిష్కరించి, ఋణాలను పంపిణీ చేశారు.

శ్రీ వి. జి. ఎల్లయ్య వందన సమర్పణ చేశారు.

కేంద్ర వ్యవసాయపు పన్ను దాదులు యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, వ్యవసాయ ఆదాయంపన్ను చట్టం మేనహాయింపు పరిమితిని అయిదువేలనుంచి పదివేల రూపాయలకు పెంచాలని కోరినట్టు తిరువేంద్రం వార్త.

ఉస్మానియా యూనివర్శిటీ కాలేజీలఅభ్యర్థుల ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3— రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖల తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రామనాథన్ ఇక్కడ ఉస్మానియా, గాంధి మెడికల్ కాలేజీల అడ్మిషన్లకు సంబంధించిన ప్రవేశ పరీక్షా పరీక్షా ఫలితాలను నేటిసాయంత్రం ప్రకటించారు.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు స్థానిక మెడికల్ కాలేజీలలో మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్. కోర్సులో చేరడానికి అర్హత కలిగివుంటారు.

ఉస్మానియా, గాంధీ వైద్యకళాశాలలలో మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్. కోర్సులో విద్యార్థులను చేర్చుకొనడానికి నిర్వహించిన ప్రవేశపరీక్షకు రెండు వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రెండు కాలేజీలలో 300 సీట్లు మాత్రం వున్నాయి.

ఆంధ్ర ప్రాంతంలోని మెడికల్ కాలేజీలలో మొదటి సంవత్సరం ఎం.బి.బి.ఎస్. కోర్సులో చేర్చుకొనడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష పరీక్షా పరిణామాలను ఈ నెల ఏడవ తేదీ దినపత్రికలలో ప్రచురించడం జరుగుతుంది.

హైదరాబాదులోని ఉస్మానియా, గాంధీ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్. కోర్సులో చేర్చుకోడానికి ఈ క్రింది నెంబర్లగల అభ్యర్థులను ఎన్నికచేసినట్టు వైద్య ఆరోగ్య శాఖల తాత్కాలిక డైరెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా కాలేజీ పరీక్షా ఫలితాలు

6048 49 54 55 57 79 85 87 91 92 6103 12 41 43 46 6257 64 72 310 89 6403 6512 28 29 34 52 66 73 75 78 80 91 6613 29 32 154 6755 92 6805 06 68 84 700. 53 7565 68 71 77 78 84 88 90 7808 15 22 24 61 69 76 90 7714 31 33 35 56 62 64 86 87 96

7831 44 45 51 52 55 63 65 904 35 36 41 42 53 55 87 90

8000 02 22 23 25 30 35 109 44 51 55 163 80 229 33 53 306 12 50 57 59 438 527 39 40 41 47 85 96 603 04 35 48 57 8702 57 81 87 92 94 97 8830 35 40 63 75.

బి. ఎస్‌సి ప్రాంతం ఈ పరీక్షకు హాజరైన విద్యార్థుల ఎలిజిబిలిటీ: 6023 31 7507 7515 20 42 60.

గాంధీ మెడికల్ కాలేజి

6047 60 63 64 67 68 74 75 80 83 86 97 6101 02 14 15 24 33 52 58 6207 46 98 337 400 29 34 94 505 20 28 24 31 32 54 56 60 64 76 89 6640 59 6707 11 61 888 922 81 7018 562 86 87 98 7616 18 19 33 61 70 74 77 88 98.

7708 16 21 23 42 53 57 63 85 89 819 21 27 49 50 82 905 65 71 74 80 89 8009 27 53 56 103 22 27 33 54 56 74 89 200 10 11 18 26 41 51 62 74 82 8345 443 47 48 73 75 87 522 29 37 97 624 31 98 714 21 37 63 69 72 98 800 11 12 25 31 39 56 69 84.

బి. ఎస్ సి. డిగ్రీ కలిగిన అభ్యర్థులలో ఉత్తీర్ణులు: 6001 05 06 16 35 7503 43 50.

7333 7723 నెంబర్లు కర్నూలు మెడికల్ కాలేజికి కేటాయించారు.

ది హిందూస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

(1935 లో ఇండియాలో నెలకొల్పబడినది)

రిజిస్టర్డు ఆఫీసు: 6-3-249/1-1 బంజారా హిల్స్-హైదరాబాద్.

కంపెనీ వాటాదార్ల 36 వ వార్షిక సాధారణసభ సమావేశము 1972 నవంబరు 25 వ తేదీ శనివారం ఉదయం 11-30 గంటలకు 6-3-249/1-1, బంజారాహిల్స్ హైదరాబాద్-34 అడ్రసు కలిగివున్న కంపెనీ రిజిస్టర్డు కార్యాలయంలో జరుగుతుందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సమావేశం ఎజెండా లో క్రింది విధంగా వుంది.

1971 డిసెంబరు 31 తేదీ నాటికి అంతమైన సంవత్సరానికి కంపెనీ డైరెక్టర్ల నివేదికను, ఆదాయం లెక్కలు, లాభనష్టాల లెక్కలు, లాభనష్టాల అప్రొప్రియేషన్ లెక్కలు, బ్యాలెన్స్‌షీటును స్వీకరించి ఆమోదించడం.

2. డివిడెండ్లను ప్రకటించడం.

3. తిరిగి ఎన్నిక కావడానికి అర్హులైన శ్రీయుతులు వి. వెంకటరావు, కె. ఎస్. దత్, ఎ. స్వామినాథరెడ్డిల స్థానంలో డైరెక్టర్లను ఎన్నుకోవడం, వారు చట్టంలోని 255 వ సూత్రంక్రింద రిటైరు అవుతారు.

4. 1972 వ సంవత్సరానికి ఆడిటర్లను నియమించడం. వారికి ఫీజును నిర్ణయించడం మెస్సర్స్ బ్రహ్మయ్య అండ్ కంపెనీ, చార్టర్డు అకౌంటెంట్స్ రిటైర్ అవుతున్న ఆడిటర్లు.

5. కంపెనీ ఆడిటర్లు కాకుండా, ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైనవారిలో బ్రాంచి కార్యాలయాల లెక్కలను ఆడిట్ చేయడానికి, దిగువ తీర్మానాన్ని సవరణ లేకుండాగాని, సవరణలులేకుండాగాని, సముచితమనిపిస్తే పరిశీలించడం, ఆమోదించడం. "ఎటికిట్టును డైరెక్టర్లబోర్డు చేసే నిర్ణయాల ప్రకారం కొత్తగా ప్రారంభించే బ్రాంచీలు, పున్న బ్రాంచీలు. 1972 డిసెంబరు 31 వ తేదీ నాటికి అంతమయ్యే సంవత్సరంకు. లెక్కలను ఆడిట్ చేయడానికి కంపెనీ ఆడిటర్ల సంహాతో ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైనవారిని నియమించడానికి, ఆడిట్ చేయడానికి నియమ నిబంధనలను నిర్ణయించడానికి డైరెక్టర్లకు ఇందుమూలముగా అనుమతి ఇవ్వడమైనది."

1972 నవంబరు 11 వ తేదీ మంచి 1972 నవంబరు 25 వ తేదీ వరకు (ఈ రెండు తేదీలు పరిగణనీయమైనవాటాలు బదిలీకి సంబంధించిన పుస్తకం మూసివేసి వుంచడం జరుగుతుంది.

సమావేశానికి హాజరు కావడానికి ఓటు వేయడానికి హక్కుగల సభ్యుడు తనకులేక ఆయన అనుబంధుగా ఒకరు లేక మరింతమంది ప్రతినిధులను నియమించడానికి ఓటు వేయడానికి హక్కువుంది. ప్రతినిధి సభ్యుడుగా వుండనక్కర లేదు.

డైరెక్టర్ల బోర్డు ఉత్తర్వుపై

ఆర్. ఎస్. సుబ్రహ్మణ్యం,

హైదరాబాద్, కార్యదర్శి

తేది. 14-10-1972

వివరణ ప్రకటన

1960 వ సంవత్సరపు కంపెనీల సవరణ చట్టంలోని 228 వ సూత్రం క్రింద సవరించబడిన అంశాన్ననుసరించి అడిటర్లను ఆడిట్ చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికిగాను బోర్డుకు అనుమతి ఇవ్వడం జనరల్‌బాడీకి అవసరం.

గమనిక:—డివిడెండ్లు మంజూరు అయితే 1972 నవంబరు 25 వ తేదినాటికి చెల్లు బడినట్లు పున్న కంపెనీ రిజిస్టర్లలో నమోదు కాబడిన పేర్లు పున్న వాటాదార్లకు చెల్లించడం జరుగుతుంది. 1972 నవంబరు 25 వ తేదీనుంచి డివిడెండ్ ప్రకటనలు పోస్టు చేయడం జరుగుతుంది. ఆ డివిడెండ్స్‌ను ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్‌వారి ఏ బ్రాంచిపై నైనా చెల్లించడం జరుగుతుంది.

ఢిల్లీలో కీలకమైన చర్చలు

(1వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రాంతంలో పరిస్థితి తీవ్రమవుతూ వస్తున్నట్టు వారు ప్రధానికి తెలియజేశారు.

ప్రధానితో తెలంగాణా మంత్రుల భేటీ

తెలంగాణా మంత్రులు శ్రీ రాజమల్లు, శ్రీ టి. అంజయ్యకూడా నేడు శ్రీమతి గాంధిని కలుసుకున్నారు.

వెనుకటి తెలంగాణా ప్రజాసమితి నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ దేవదాత్ గోపాల రెడ్డి నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో విడిగా చర్చలు జరపనున్నారు.

రుమేనియాలో గనులవద్ద పేలుడు

36 మంది మరణం

వియన్నా, నవంబర్ 3— వైబుతి రుమేనియాలో ఒక గనివద్ద జరిగిన పేలుడులో 36 మంది మరణించినట్టు రుమేనియా వార్తా సంస్థ వార్తవల్ల తెలుస్తున్నది.

మరి 12 మంది గని కార్మికులు తీవ్రమైన గాయాలు గురియయారు.

ప్రమాదం కారణాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది.

స్పెయిన్‌లో ఫ్రెంచ్ కాన్సులేట్ భవనంలో పేలుడు

మాడ్రిడ్, నవంబరు 3— ఫ్రెంచ్ కాన్సులేట్‌ను లోపల బందించి, ముగ్గురు వ్యక్తులు కాన్సులేట్ భవనంలో పేలుడు పదార్థాలు వుంచారు.

పేలుడువల్ల కాన్సులేట్‌కు గాయాలు తగిలినవని స్పెయిన్ వార్తా సంస్థ సిఫ్రా చెప్పింది.

అయితే ఈ వార్తను ధృవపరచడానికి గాని, ఖండించడానికిగాని ఇక్కడి ఫ్రెంచ్ ఎంబసీ ప్రతినిధి రిపోర్టుకిరాలేదు.

రుమేనియాలో గనులవద్ద పేలుడు

36 మంది మరణం

వియన్నా, నవంబర్ 3— వైబుతి రుమేనియాలో ఒక గనివద్ద జరిగిన పేలుడులో 36 మంది మరణించినట్టు రుమేనియా వార్తా సంస్థ వార్తవల్ల తెలుస్తున్నది.

మరి 12 మంది గని కార్మికులు తీవ్రమైన గాయాలు గురియయారు.

ప్రమాదం కారణాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది.

ది హిందూస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

(1935 లో ఇండియాలో నెలకొల్పబడినది)

రిజిస్టర్డు ఆఫీసు: 6-3-249/1-1 బంజారా హిల్స్-హైదరాబాద్.

కంపెనీ వాటాదార్ల 36 వ వార్షిక సాధారణసభ సమావేశము 1972 నవంబరు 25 వ తేదీ శనివారం ఉదయం 11-30 గంటలకు 6-3-249/1-1, బంజారాహిల్స్ హైదరాబాద్-34 అడ్రసు కలిగివున్న కంపెనీ రిజిస్టర్డు కార్యాలయంలో జరుగుతుందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సమావేశం ఎజెండా లో క్రింది విధంగా వుంది.

1971 డిసెంబరు 31 తేదీ నాటికి అంతమైన సంవత్సరానికి కంపెనీ డైరెక్టర్ల నివేదికను, ఆదాయం లెక్కలు, లాభనష్టాల లెక్కలు, లాభనష్టాల అప్రొప్రియేషన్ లెక్కలు, బ్యాలెన్స్‌షీటును స్వీకరించి ఆమోదించడం.

2. డివిడెండ్లను ప్రకటించడం.

3. తిరిగి ఎన్నిక కావడానికి అర్హులైన శ్రీయుతులు వి. వెంకటరావు, కె. ఎస్. దత్, ఎ. స్వామినాథరెడ్డిల స్థానంలో డైరెక్టర్లను ఎన్నుకోవడం, వారు చట్టంలోని 255 వ సూత్రంక్రింద రిటైరు అవుతారు.

4. 1972 వ సంవత్సరానికి ఆడిటర్లను నియమించడం. వారికి ఫీజును నిర్ణయించడం మెస్సర్స్ బ్రహ్మయ్య అండ్ కంపెనీ, చార్టర్డు అకౌంటెంట్స్ రిటైర్ అవుతున్న ఆడిటర్లు.

5. కంపెనీ ఆడిటర్లు కాకుండా, ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైనవారిలో బ్రాంచి కార్యాలయాల లెక్కలను ఆడిట్ చేయడానికి, దిగువ తీర్మానాన్ని సవరణ లేకుండాగాని, సవరణలులేకుండాగాని, సముచితమనిపిస్తే పరిశీలించడం, ఆమోదించడం. "ఎటికిట్టును డైరెక్టర్లబోర్డు చేసే నిర్ణయాల ప్రకారం కొత్తగా ప్రారంభించే బ్రాంచీలు, పున్న బ్రాంచీలు. 1972 డిసెంబరు 31 వ తేదీ నాటికి అంతమయ్యే సంవత్సరంకు. లెక్కలను ఆడిట్ చేయడానికి కంపెనీ ఆడిటర్ల సంహాతో ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైనవారిని నియమించడానికి, ఆడిట్ చేయడానికి నియమ నిబంధనలను నిర్ణయించడానికి డైరెక్టర్లకు ఇందుమూలముగా అనుమతి ఇవ్వడమైనది."

1972 నవంబరు 11 వ తేదీ మంచి 1972 నవంబరు 25 వ తేదీ వరకు (ఈ రెండు తేదీలు పరిగణనీయమైనవాటాల బదిలీకి సంబంధించిన పుస్తకం మూసివేసి వుంచడం జరుగుతుంది.

సమావేశానికి హాజరు కావడానికి ఓటు వేయడానికి హక్కుగల సభ్యుడు తనకులేక ఆయన అనుబంధుగా ఒకరు లేక మరింతమంది ప్రతినిధులను నియమించడానికి ఓటు వేయడానికి హక్కువుంది. ప్రతినిధి సభ్యుడుగా వుండనక్కర లేదు.

డైరెక్టర్ల బోర్డు ఉత్తర్వుపై

ఆర్. ఎస్. సుబ్రహ్మణ్యం,

హైదరాబాద్, కార్యదర్శి

తేది. 14-10-1972

పరిశోధన, ఉత్పత్తికి మధ్య వ్యత్యాసాల తొలగింపు

బొంబాయిలో మంత్రి సుబ్రహ్మణ్యం సూచన

బొంబాయి, నవంబరు 2— ప్రయోగశాలలలో పరిశోధనలకు, ఉత్పత్తికి మధ్యగల వ్యత్యాసాన్ని పూరించడానికి ప్రత్యేకమైన కృషి అవసరమని కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు సూచించారు.

రసాయనాల పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గోష్ఠిని ప్రారంభిస్తూ అలా అన్నారు.

ప్రయోగశాలలలో పరిశోధన, అభివృద్ధిపై పెట్టిపెట్టుబడులు మనం ఆశించిన లక్ష్యానికి తీసుకొనిపోవేంతవరకు దేశంలో సాంకేతిక విజ్ఞానం పరస్పరం తెలియజేసుకోవడం జరగడంలేదని పేర్కొన్నారు.

నిలకడగల అభివృద్ధిని సాధించడానికి దేశ ఆర్థిక వ్యవస్థకు ఏమి కావాలో పరిశోధనలు, ఉత్పత్తికి మధ్యగల వ్యత్యాసం తీర్చవలేదని స్పష్టం చేశారు.

ప్రస్తుతం అంచనా ప్రకారం మొత్తం జాతీయ ఆదాయంలో ఒకటి శాతం పరిశోధన, అభివృద్ధిపై అయిదవ ప్రణాళికాంతానికి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని అంచనా వేశారని, దీని అర్థం పెట్టుబడులను కొంతవరకు పెంచడమేనని, ఈ పరిశోధన, అభివృద్ధి రంగంపై ప్రభుత్వం, ప్రయివేట్ రంగాల పెట్టుబడులు కూడా పెరిగినట్టేనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

సంవత్సరం క్రితం పైప్సు-టెక్నాలజీపై ప్రభుత్వం నియమించిన జాతీయ కమిటీ ఒక పత్రకాన్ని తయారుచేస్తున్నదని, ఆ పత్రకం సాంకేతిక అర్థిక, అభివృద్ధి పథకాలలో అవిభాజ్యంగా వుండాలని కేంద్ర పరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి ఉద్ఘాటించారు.

బస్తర్‌లో కాగితపు గుజ్జు ఫ్యాక్టరీ

మధ్యప్రదేశ్‌లోని బస్తర్‌లో కాగితపు గుజ్జు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి అఖిల భారత చిన్నతరహా కాగితపు మిల్లుల యజమానుల సంఘం గైకొన్న నిర్ణయం పట్ల ఆయన హర్షం ప్రకటించారు.

ఆ ఫ్యాక్టరీ త్వరగా ఏర్పడడానికి కేంద్రం పూర్తిగా సహకరించగలదని ఆయన హామీ ఇచ్చారు.

కాచిగుడా స్టేషన్‌లో లోకల్ ట్రెయిన్ నిలిపివేత

హైదరాబాద్, నవంబర్ 2— నేడు కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కొంతమంది విద్యార్థులు ఒక లోకల్ పటేల్ ట్రెయిన్‌ను మూడుగంటలసేపు నిలిపివేశారు.

ఆ రైలునుంచి ఖలీల్‌అహ్మద్ అనే 22 సంవత్సరాల విద్యార్థి క్రిందపడిపోయినట్టే తంగా అతనివాళ్ళకు బలమైన గాయాలు తగిలగా, తోటివిద్యార్థులు రైలునునిలిపివేసినట్టు చెప్పబడుతున్నది. గాయపడిన విద్యార్థిని వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

పిడుగుపడి ముగ్గురి మృతి

బోధన్ తాలూకా గ్రామంలో

హైదరాబాద్, నవంబరు 3— నిజామాబాదుజిల్లా బోధన్ తాలూకాలోని కోడిగిరి గ్రామంపద్ద పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు నిన్నటి మంగళవారంనాడు పిడుగు పడిడం వల్ల వారు మృతిచెందినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

రెండు గేదెలుకూడా మరణించాయి.

పిడుగుపడి మృతి చెందిన వారు పేర్లు— పెంట పాపడు, మహ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ గఫూర్ (నీరందక యువకులు)

పాలకుర్తి న్యాయవాదుల నిర్ణయం

పార్వతీపురం, నవంబరు 3— ముల్కీ నిబంధనల అమలుపట్ల తమ నిరసన తెలియజేయడానికి నేడు కోర్టులకు హాజరు కాకూడదని పార్వతీపురం న్యాయవాదుల సంఘ ప్రత్యేక సమావేశంలో నిర్ణయించారు. న్యాయవాదులు గుమాస్తాలు కూడా కోర్టుకు హాజరు కారాదని నిర్ణయించారు.

విద్యార్థుల విజ్ఞప్తి మనుసరించి నేడు పట్టణంలో హర్తాళ్ జరిగింది. దుకాణాలు, హోటళ్ళు మూసివేశారు. బస్సులు కూడా తిరగడం లేదు.

గుంటూరులో సంపూర్ణ హర్తాళ్

గుంటూరు, నవంబరు 3— ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థుల సంయుక్త కార్యాచరణ కమిటీ చేసిన విజ్ఞప్తి మనుసరించి నే డిక్కడ సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

దుకాణాలు, హోటళ్ళు, కిల్లీ దుకాణాలు పూర్తిగా మూసివేశారు. ముఖ్యమైనప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

శ్రీకాకుళం బంద్

శ్రీకాకుళం, నవంబరు 3— శ్రీకాకుళంలో నేడు జయప్రదంగా బంద్ జరిగింది. పమ్మి చేస్తున్న అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ బంద్‌ను జరిపారు. ఎన్. జి. ఓ.లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, న్యాయవాదుల గుమాస్తాలు, వ్యాపారులు బంద్‌కు సహకరించారు. ముల్కీ నిబంధనలను వ్యతిరేకించాలని లయన్స్, రోటరీ క్లబ్బులు, ఇతర సేవాసంస్థలు, న్యాయవాదుల సంఘం, ఉపాధ్యాయుల సంఘం ఏకగ్రీవంగా విజ్ఞప్తిచేశాయి.

విశాఖపట్నంలో సంపూర్ణ హర్తాళ్

విశాఖపట్నం, నవంబరు 3— ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి మనుసరించి ముల్కీ నిబంధనల అమలుపట్ల నిరసన తెలియజేస్తూ నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

సిటీబస్సులు, రిక్షాలు తిరగడం లేదు. సినిమాహాలులలో మధ్యాహ్నం ప్రదర్శనలను రద్దుచేశారు. కిల్లీ దుకాణాలతోపాటు అన్ని షాపులు, కాఫీ హోటళ్ళు మూసివేశారు. ఆఫీసులకు వెళ్ళవలస

"ముల్కీ నిబంధనలను 1974 తర్వాత అమలు జరపరాదు"

కృష్ణాజిల్లా ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 2— ఆంధ్ర ప్రదేశ్ సమైక్యత దృఢంగా నిలచి, తెలుగు ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సమైక్యత పరిఢిల్లాలని అందుకు దోహదం చేయుటకు ముల్కీ రూల్సును 1974 వరకు పరిమితం చేయాలని. నేటి సాయంత్రం ఇక్కడ కృష్ణాజిల్లా శాసనసభ్యులు, శాసన మండలి, సభ్యులు, పంచాయతి సమితి అధ్యక్షులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆంధ్రుల రాజధానియైన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలను ఉమ్మడి ఆస్తిగా పరిగణించి ప్రాంతీయభేదం లేకుండా విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు అర్హతలు ఆధారంగా ఉభయ ప్రాంతాల వారికి 2:1 నిష్పత్తితో 1974 వరకు కల్పించబడాలని తీర్మానంలో కోరారు.

ప్రస్తుతమున్న తెలంగాణా ప్రాంతీయ సంఘం ప్రత్యేక బడ్జెట్టు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా 1969 తర్వాత ఉమ్మడి కార్యాలయాలలో జరిగిన ఉద్యోగ నియామకాలు, వగైరాలలో జరిగిన అవకతవకలను ట్రిబ్యునల్‌ద్వారా పరిశీలింపజేసి, ఎగ్రిమెంటుకు అనుగుణంగా లేని నియామకాలను తక్షణమే సవరించాలని, ఇందుకు అనుగుణమైన నిర్ణయాలు కేంద్ర రాష్ట్ర నాయకులు గైకొని ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు పుష్టిని కలుగ చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ముల్కీ నిబంధనల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితులను సమావేశానికి హాజరయిన సభ్యులు పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సందర్భంలో ఆంధ్ర, తెలంగాణా నాయకులు సంయుక్తంగా చేసుకున్న పెద్ద మనుషుల ఒప్పందం తదుపరి 1969 సంవత్సరంలో అన్ని పార్టీల నాయకులు గైకొన్న నిర్ణయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

కృష్ణాజిల్లా పరిషత్ అతిథి గృహంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పందిరి వెంకట కృష్ణారావు హాజరయ్యారు.

సమావేశాన్ని ఏర్పాటుచేసిన కన్వీనర్, శాసన సభ్యురాలు శ్రీమతి టి. ఇ. ఎస్, ఆనందబాయి స్వాగతంచెప్పి, రాష్ట్ర పరిస్థితులను వివరించారు.

సమావేశానికి లెజిస్లేటర్లు శ్రీయుతులు చనుమోలు వెంకట్రావు, వసంత నాగేశ్వరరావు, అక్కినేని భాస్కరరావు, కటారి సత్యనారాయణరావు, కనుమూరి సోమేశ్వరరావు, డాక్టర్ దమ్మాలపాటి రామారావు, శ్రీ కలపాల సూర్య ప్రకాశరావు, శ్రీమతి తమ్మిలపంగతాయారమ్మ ప్రభృతులు హాజరయ్యారు.

నందిగామ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు, మైలవరం సమితి అధ్యక్షులు శ్రీ కోమటి భాస్కరరావు, మందపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావు, చిల్లకల్లు సమితి అధ్యక్షులు శ్రీ తొండపు రాధాకృష్ణమూర్తి, కైకలూరు సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు, గుడివాడ సమితి అధ్యక్షులు శ్రీ అడ్డుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు, కంచికచర్ల సమితి అధ్యక్షులు శ్రీ చింతా వెంకటేశ్వరరావు, మొవ్వ సమితి అధ్యక్షులు శ్రీ తుమ్మల వెంకట సుబ్బయ్య, కంకిపాడు సమితి అధ్యక్షులు శ్రీ పిడికిటి మాధవరావు ప్రభృతులుకూడా హాజరయ్యారు.

విజయవాడ నిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పై. వి. రాఘవరావునాయుడు, యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ కొల్లి రాఘవేంద్రరావు, శ్రీ సుంకర మురళీధరరావు ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రలో హక్కుల రక్షణ దినోత్సవం

వివిధ ప్రాంతాలలో హర్తాళ్, ఊరేగింపులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2— ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ కోస్తా రాయలసీమ జిల్లాలలోని పలుపట్టణాలు, గ్రామాలలో నిన్న హక్కుల రక్షణదినం, హర్తాళ్, ఊరేగింపులు జరిగినట్టు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అయా జిల్లాలనుంచి అందిన వర్తమానాలవల్ల తెలుస్తున్నది.

విద్యార్థులు, ఉద్యోగులు ఊరేగింపులు, సభలు జరిపారు. పాఠశాలల విద్యార్థులు వంతులవారీ నిరాహారదీక్షలు పెద్దపెట్టున ప్రారంభించినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం, పార్వతీపురం, రాజాం, నందిగామ, పర్వకోట, కొరసవాడ, అక్కుపల్లి, కోట బొమ్మాళి గ్రామాలలోను, జిల్లా తాలూకా కేంద్రాలలో అక్టోబరు 31 వ తేదీ నుంచి విద్యార్థులు సమ్మెలు ప్రారంభించినట్టు అక్కడి నుంచి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది:

ముస్తాబాదలో రైళ్ళనిలిపివేత

కృష్ణాజిల్లా ముస్తాబాదలో గతనెల 30 వ తేదీన 200 మంది విద్యార్థులు హైదరాబాదు-మద్రాసు రైలును 109 నిమిషాలు ఆపి ముల్కీ నిబంధనలకు వ్యతిరేక నినాదాలు వ్రాశారు.

నిన్న కడపజిల్లా ముదునూరు గ్రామంలో మద్రాసువైపు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైలును 40 నిమిషాలపాటు ఆపి నినాదాలు వ్రాశారు. బద్వేలు గ్రామంలో అన్ని దుకాణాలను మూసివేసి హర్తాళ్ జరిపారు.

రేపల్లెలో శ్రీ అనగాని భగవంతరావు ఆర్ట్స్ అండ్ సైన్సు డిగ్రీ కాలేజీ ప్రారంభోత్సవంలో హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ఉపన్యసిస్తున్న దృశ్యం. ఆయన ప్రక్కన జిల్లా కలెక్టర్ శ్రీ జయభారతరెడ్డిని కూడా ఫొటోలో చూడవచ్చు

"ప్రతిపక్షాల ఎత్తుగడలను సమైక్యంగా ఎదుర్కొనాలి"

బొంబాయిలో కాంగ్రెసు కార్యకర్తలకు ప్రధాని ఉద్బోధ : కార్పొరేషన్‌చే పౌర సన్మానం

బొంబాయి, నవంబరు 2— బొంబాయి నగరానికి సంబంధించినంతవరకు అత్యంత విశిష్టమైన గౌరవం పౌరసన్మానం. బొంబాయి నగరం నుంచి ఒకే వ్యక్తి రెండుసార్లు ఆ గౌరవం పొందిన ఘనత ప్రధాని ఇందిరకు దక్కింది.

ఆమె 17 సంవత్సరాల్రితం ఒకసారి, తిరిగి నేడు సన్మానంపొందారు.

నెహ్రూ అధ్యయన కేంద్రానికి నగరంలో శంకుస్థాపన చేశారు. అటు తరువాత మూడు లక్షలమంది పిల్లల ర్యాలిని తిలకించారు.

ఈమూడు కార్యక్రమాలలోబాటు వ్యక్తులకు, సంస్థలకు మొత్తం 20 ఇంటర్వ్యూలు ఇవ్వడంతో ప్రధాని ఇందిరకు నేటి ఉదయం నుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు, అనగా బయలుదేరి వెళ్ళేవరకు క్షణం తీరకలేక పోయింది.

పార్టీలో తగాదాలాడే వారికి జైలుశిక్ష ఏమైనా విధిస్తే తగాదాలు, వైమనస్యాలు లేకుండా పోతాయేమోనని అనిపించిందన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తాను జైలులో వున్నప్పుడు దాని సంఘటనలు చూసినట్టు స్వాతంత్ర్య సమరం రోజులలో ప్రజలు తరచుగా తగాదాలాడుకొనేవారని, అయితే వారిని జైలులో పెట్టినపుడు విభేదాలు మరిచిపోయి స్నేహంతో మెలగేవారని వివరించారు.

పార్టీ నాయకులకు ఉద్బోధ

కడచిన రెండు ఎన్నికలలో పార్టీవాదించిన ఘన విజయాలపై ఆధారపడి ప్రమత్తంగా వుండవలదని, సమైక్యంగా వుండి ప్రతిపక్షాల పథకాలను ఎదుర్కోవాలని బొంబాయి పి. పి. సి. వాయకులకు కార్యకర్తలకు ఉద్బోధించారు.

లోకసభ, శాసనసభలలో పార్టీ మెజారిటీ సాధించినంత మాత్రంతో ప్రతిపక్షాలు నడబడుగోలినవని భావించరాదని ఆమె హెచ్చరించారు.

ధరల పెరుగుదలను ప్రభుత్వంపై దాడికి అవకాశంగా ప్రతిపక్షాలు ఉపయోగించుకొంటున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

ధరల పెరుగుదల అన్నది ప్రభుత్వ విధానాలు పొరిలకంగా విఫలమైన ఫలితం కాదని, దుర్భిక్షం, బంగ్లాదేశ్ శరణార్థులు, కడచిన సంవత్సరం యుద్ధ ఫలితమేనని ఆమె వివరించారు.

పౌర సన్మానం

ఆధునిక నగరాన్ని రూపొందించే దప్పుడు ఆధునికమైన ఆలోచన, దూరదృష్టి గల పథకరచన అవసరమని ప్రధానిఇందిర పౌరసన్మానంలో హితవు చెప్పారు.

మేయర్ శ్రీ ఆర్. కె. గణత్రా తన ప్రసంగంలో బొంబాయి నగరం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.

ప్రధాని ఇందిర మాట్లాడుతూ బాలగంగధరతిలక్ స్మారక సంఘం నిర్మించిన నగరానికి కూడా వృద్ధాప్యం రాకతప్పదని, అయితే ఆధునిక నగరం అభివృద్ధి విషయంలో మాత్రం ఆధునికమైన ఆలోచన అవసరమని అన్నారు.

మదర్ థెరిసాకు నెహ్రూ అవార్డు ప్రదానం

15 న రాష్ట్రపతిచే

న్యూఢిల్లీ, నవంబరు 2— 1969 వ సంవత్సరపు అంతర్జాతీయ విషయాల అవగాహనకు సంబంధించిన జవహర్‌లాల్ నెహ్రూ అవార్డును రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ నెల 15 వ తేదీ మూర్తి భవనంలో జరిగే సభలో మదర్ థెరిసాకు ప్రదానం చేస్తారు.

ఈ అవార్డు ప్రధానోత్సవానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హాజరు అవుతారు. సభలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రసంగిస్తారు.

తమ రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ సందేశం చదువుతారు.

విజయవాడ డాక్టర్ల సంఘం

డాక్టరు ఉప్పలపాటి వెంకటరత్నం అధ్యక్షులుగా నూతన కార్యవర్గం విన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 2— గుంటూరు మెడికల్ కాలేజి గౌరవ ఆచార్యులు డాక్టర్ ఉప్పలపాటి వెంకటరత్నం అధ్యక్షులుగా స్థానిక మెడికల్ అసోసియేషన్‌కు నిన్న నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షులుగా డాక్టరు శ్రీమతి కొల్లి కృష్ణకుమారి, కోశాధికారిగా డాక్టరు డి. కృష్ణమోహనరావు ఎన్నికయారు.

గౌరవ కార్యదర్శి: డాక్టరు ఎం. డి. రామారావు; సహాయ కార్యదర్శులు: డాక్టరు టి. వి.ఎ. సుబ్రహ్మణ్యశర్మ, డాక్టర్ ఎం.వి. ఎల్. ఎల్. మూర్తి, డాక్టరు డి. పరాత్పర రావు.

కార్యనిర్వాహకవర్గం సభ్యులు: డాక్టర్లు సర్వశ్రీ వెల్లంకి నాగభూషణం, వి. వి. రామారావు, పి. దక్షిణామూర్తి, జి. సోమిరెడ్డి, వి రామారావు, పై. మధుసూదనరావు, కోలా కృష్ణారావు, ఎస్. సత్యనారాయణ, జె. ఆర్. జనేరుశర్మ, షేక్ హుస్సేన్, ఎస్. నరసింహారావు, ఎం. రోహిణీ కుమార్.

ఇంతకుముందు అధ్యక్షులుగా వున్న ప్రభుత్వం అనుమతి సూపరింటెండెంటు డాక్టరు వెల్లంకి నాగభూషణం పదవినుంచి పరిమించుకున్నారు. శ్రీ నాగభూషణం అధ్యక్షులుగా అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎనలేని కృషి సల్పి దానిని పూర్తి చేశారు.

డాక్టరు పి. గిరి వ్యాసరచన పోటీ పత్రకాన్ని ప్రభుత్వం అనుమతి డాక్టరు శ్రీ పి. దక్షిణామూర్తి పొందారు.

విజయవాడ మెడికల్ అసోసియేషన్ 39 వ వార్షికోత్సవం. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడశాఖ 21 వ వార్షికోత్సవం, డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు స్మారకోపన్యాసం కార్యక్రమాలు నిన్న ఇక్కడ డాక్టరు నాగభూషణం అధ్యక్షతన సంస్థ నూతన భవనంలో జరిగాయి.

డాక్టరు వి. వి. రామారావు, డాక్టరు వి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి, కోశాధికారి నివేదికలను సమర్పించారు.

సైనామిడ్ సంస్థ హైదరాబాద్ రీజియనల్ మేనేజర్ శ్రీ సి. ఎస్. ఎస్. మణి, డాక్టరు యల్లాప్రగడ సుబ్బారావు జీవితం, కృషి గురించి ప్రసంగించారు. మద్రాసుకు చెందిన డాక్టరు సి. వ్యాస్ క్షేత్రియుడు, డాక్టరు సుబ్బారావు స్మారకోపన్యాసం చేశారు.

వైజ్ఞానిక సదస్సులో మద్రాసులోని సదరన్ రైల్వే మెడికల్ సూపరింటెండెంటు డాక్టరు టి. జె. చెరియన్, గుంటూరు మెడికల్ కాలేజి రేడియాలజి ప్రొఫెసరు డాక్టరు జయ సరసింహులు మాట్లాడారు.

తొలుత డాక్టర్ జంధ్యాల శంకర్ స్వాగతం పలికారు.

భూసంస్కరణల బిల్లుకు ఆమోదం

సోషలిస్టు ఫోరమ్ కన్వీనర్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 2— ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల బిల్లును వెంటనే ఆమోదింపవలసిందిగా ప్రధాని ఇందిరకు, రాష్ట్రపతి శ్రీ గిరికి విజ్ఞప్తి చేస్తూ ప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ కన్వీనర్ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

భూ సంస్కరణలను తరగాసు, సమర్థవంతంగా అమోదిస్తే సామాన్య ప్రజా నీకానికి ఉత్సాహం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీలు

పినోదయాత్రికులకోసం త్వరలోనడపనున్నట్టు విజయవాడలో డాక్టర్ సరోజినీమహిషి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 2— 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన రెండు ఎయిర్ కండిషన్డు లాంచీలను వినోద యాత్రికుల సౌకర్యార్థం నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి త్వరలో నడుపనున్నట్టు కేంద్ర టూరిజంశాఖ మంత్రి డాక్టర్ సరోజినీమహిషి నేడు ఇక్కడ తెలియచేశారు.

టూరిజంను ఒక పరిశ్రమగా గుర్తించవలసివున్నదని, దాని ద్వారా విదేశ మారక ద్రవ్యం లభ్యమవుతున్నదని అన్నారు. గత సంవత్సరం మూడున్నర లక్షల యాత్రికులు మన దేశానికి వచ్చారని, ఆమె వెల్లడించారు.

టూరిజం ప్రాముఖ్యతను వివరిస్తూ విదేశ యాత్రికులు వినోద కేంద్రాలకు వచ్చినప్పుడు మన సాంస్కృతిక, చారిత్రక సాంప్రదాయాలను చవిచూడాలని. అందువల్ల విదేశాలలో మనదేశ ప్రాముఖ్యత హెచ్చగలదని ఆమె అన్నారు.

దేశంలో టూరిజం అభివృద్ధి చెందితే అనుబంధమైన పరిశ్రమలు పొంపొందగలవని తద్వారా నిరుద్యోగ సమస్య కొంత పరకు పరిష్కారం కాగలదని ఆమె పేర్కొన్నారు.

సమావేశం స్థానిక రోటరీక్లబ్ అధ్యక్షతన రోటరీ అడిటోరియంలో జరిగింది. సమావేశానికి క్లబ్ అధ్యక్షులు శ్రీ కె.వి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఆర్. వి. రాఘవరావు ముఖ్యఅతిథి డాక్టరు సరోజినీ మహిషిని పరిచయం చేశారు. సమావేశానికి ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులుకూడా హాజరయ్యారు.

డాక్టర్ మహిషి ఉన్యాసాన్ని కొనసాగిస్తూ శ్రీలంకూడా టూరిజంపై శ్రద్ధవహించాలనీ, గైడ్సుకు శిక్షణ ఇచ్చుటకుగాను బెంగుళూరులో అంతర్జాతీయ శిక్షణ సంస్థను నెలకొల్పుతున్నామని, ఆగ్నేయాసియా దేశాల నుంచి వచ్చే వినోద యాత్రికులకు వారు సహాయ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టూరిజం అభివృద్ధికి పాటుపడాలని వినోద కేంద్రాలను నెలకొల్పి యాత్రికులకు వలయు సౌకర్యాలను కలుగచేయవలసిన బాధ్యత ఎంతైనా వున్నదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆకర్షణీయమైనవినోద, విహార కేంద్రాలు అధికంగా కలవని అన్నారు.

కొండపల్లి, నాగార్జునసాగర్, అమరావతి లేపాక్షి మొదలైన కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపరచి యాత్రికులకు తగు సౌకర్యాలు కలుగచేయవలసి వున్నదని అన్నారు.

నేటి సాయంత్రం బందరు సమీపంలో వున్న మంగినపూడి బీచ్‌వద్ద నిర్మించిన యాత్రికుల విశ్రాంతి గృహానికి ఆమె ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ సరోజిని మహిషిని నేటి ఉదయం కొండపల్లిని సందర్శించారు.

రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డాక్టర్ సి. హెచ్. దేవానందరావు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వినోద కేంద్రాలను అభివృద్ధి పరచుటకు అరు లక్షల రూపాయలు మాత్రమే కేటాయించిందని, అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి మరి 40 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అందులో 15 లక్షల రూపాయలు విజయవాడకు కేటాయించడం జరిగిందని తెలియ చేశారు.

ఈ కేటాయించిన ధనంతో ప్రస్తుత అతిథి గృహానికి ఎదురుగా వున్న రెండు ఎకరాల కాళీస్థలంలో ఒక టూరిస్టు అతిథి గృహాన్ని నిర్మించి పెన్నట్లు వివరించారు.

గవర్నరుపేటలోని తుమ్మలపల్లి ఆడిటోరియంనిర్మాణాన్ని పూర్తిచేయనున్నట్టుతెలియ వచ్చింది.

రొటేరియన్ శ్రీ కె. నాగభూషణరావు వందన సమర్పణచేశారు.

మార్టంగికాగ్రెసరుని పర్యంతి

విజయవాడ, నవంబరు 3— "మార్టంగి కాగ్రెసర్" శ్రీ పొట్టూరి వీరరాఘవయ్య చౌదరి 30 వ వర్ధంతి ఏడవ తేదీ సాయంత్రం 5-30 గంటలకు శివప్పబ్బంపం అధ్వర్యాన ఇక్కడి సత్యనారాయణపురం నర్రావారి వీధి శ్రీ విజయదుర్గ కళాభవనంలో జరుగుతుంది.

"మానెక్‌షా ప్రతిపాదనకు పాకిస్తాన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 2— జమ్ము-కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపుకు విపాదగ్రస్తమైన ప్రాంతాలను ఏర్పరుచు పదలివేయుట ఆమోదింపబడిన 19 మార్పులు ప్రాతిపదికపై మొత్తం అధీన రేఖ గుర్తింపును పూర్తి చేయాలన్న జనరల్ మానెక్‌షా ప్రతిపాదనను పాకిస్తాన్ "ఆమోదించలేదు" అని రేడియో పాకిస్తాన్ నేటి రాత్రి ప్రకటించింది.

పాకిస్తాన్ రేడియో చెప్పినదాని ప్రకారం వివాదగ్రస్తమైన ప్రాంతం వైశ్యాలం 1.77 చదరపు మైళ్ళు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ 1972 డిసెంబరు 17 వ తేదీన జరిగినదాని ఆ ప్రాంతం పాకిస్తాన్ అధీనంలో వుందట. ఆ ప్రాంతం పేరు తాకూర్ చౌక్.

"తాకూర్‌చౌక్‌పై పాకిస్తాన్ కుగల హక్కును ధ్రువీకరించేవరకు వాస్తవాధీన రేఖ గుర్తింపు పూర్తికాదు" అని పాక్ రేడియో స్పష్టంచేసింది.

భారత సైన్యాధిపతి జనరల్ మానెక్‌షా వ్రాసిన లేఖను పాకిస్తాన్ సైన్యాధిపతి స్వీకరించారని. ఆ లేఖను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఇస్లామాబాద్‌లో విదేశ వ్యవహారాల కార్యాలయం ప్రతినిధి ధ్రువీకరించినట్టు ఇంతకుముందు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

"ఇండియాచేసిన ప్రతిపాదనపై త్వరలో నిర్ణయం వెల్లడి అవుతుంది" అని రేడియో స్పష్టంచేసింది.

సైన్యం ఉపసంహరణకు పాకిస్తాన్ తిరస్కృతి

తాకూర్‌చౌక్ ప్రాంతం విషయంలో వివాదాన్ని కమాండర్లు పరిష్కరించేలోగా వాస్తవికదళాల ఉపసంహరణ ప్రాంతం కావాలన్న ఇండియా ప్రతిపాదనను త్రోసిపుచ్చగలమని పాకిస్తాన్ సూచించింది.

తాకూర్ చౌక్‌ప్రాంతం వివాదాన్ని వదలివేయటం వాస్తవాధీనరేఖ గుర్తింపు పూర్తికావాలన్న మానెక్‌షా ప్రతిపాదన ఆమోదయోగ్యం కాదని విశ్వసనీయ వర్గాలు ప్రకటించినట్టు రేడియో తెలియ చేసింది.

పాకిస్తాన్‌కు రక్షణ మంత్రి స్పష్టీకరణ

సూరత్, నవంబర్ 2— నిక్సాన్ ఒప్పందం ద్వారా అందించిన స్నేహహస్తాన్ని పాకిస్తాన్ తిరస్కరిస్తే ఏర్పడే పరిణామాలకు పాకిస్తాన్‌దే బాధ్యత అని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఫిల్మ్ రిప్రజెంటేటీవులు కావలెను. వివరములకు 25 పై. కవరు పంపుతూ శ్రీ కరమందిర్. ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లు, మచిలీపట్నము-2 కు వ్రాయండి.

సబ్ డీలర్లు కావలెను

ఆర్డినెన్స్ రిప్రజెంటేటీవ్‌కు విజయనగరం మరియు శ్రీకాకుళంలో సబ్ డీలర్స్ కావలెను. హోం రూమ్ మొదలగు సౌకర్యములు కలవారు వెంటనే సంప్రదించండి.

ఎడ్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
విజయవాడ-10.

స్టాకిస్టులు కావలెను

వీసస్ వాటర్ హీటర్స్‌కు అనుభవం కలిగిన స్టాకిస్టులు ఈ క్రింది ప్రదేశములలో కావలెను.

ఒంగోలు, చీరాల, తెనాలి, మచిలీపట్నం, గుడివాడ, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు. వెంటనే సంప్రదించండి.

ఎడ్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
విజయవాడ-10.

మీరు కలిగివున్నారా...

1. చారిత్రిక పత్రాలు
2. ప్రాచీన వ్రాతప్రతులు
3. దేశచరిత్రలో ముఖ్యపాత్ర వహించిన ప్రఖ్యాతి గాంచిన వ్యక్తులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు, రచయితలు, శాస్త్రజ్ఞులు, వగైరాల ప్రైవేటు పేపర్లు

(నాణెములు, పిల్లులు, శిలాశాసనములు, పురాతన కాలంనాటి పట్టి పాత్రలు, పూసలు వగైరాలు పంపిన పరిశీలించబడవు)

పై తెలియ పరచిన తరగతుల చారిత్రికమైన సామగ్రి పరిశీలించి సేకరించేందుకు జనవరి. 1973 ఆఖరి వారంలో ది హిస్టారికల్ డాక్యుమెంట్స్ పర్చేజి కమిటి వచ్చును.

ఈ డాక్యుమెంట్లు అమ్మగోరు వ్యక్తులు అయితే వారిగా జాబితా, సెక్రటరీ, హిస్టారికల్ డాక్యుమెంట్స్ పర్చేజికమిటి, నేషనల్ ఆర్చీవ్స్ ఆఫ్ ఇండియా, జనపథ్, న్యూఢిల్లీ—1 వారికి 30-11-1972 నాటికి పంపవలయును.

అమ్మకము చేయగోరు సామగ్రి, అడగనిదే పంపరాదు.

avp 72/352.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 45

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1972 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated during the period 1-1-1964 to 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 4th December, 1972 (18th December, 1972 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 7 temporary but likely to be retained on permanent basis eventually. Posts at S. No. 10 temporary but likely to continue indefinitely and be made permanent eventually. Posts at S. Nos. 1, 2, 4, 5, 6, 8, 12, 13 and 15 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 3 and 14 temporary but likely to continue. Posts at S. No. 11 temporary but likely to continue for about three years. Post at S. No. 9 temporary.

Three posts at S. No. 14 reserved for Scheduled Castes candidates. Post at S. No. 9 reserved for Scheduled Castes candidates who alone need apply. One post at S. No. 10 and two posts at S. No. 14 reserved for Scheduled Tribes candidates. Two posts at S. No. 14 reserved for Scheduled Castes candidates but will be treated as reserved for Scheduled Tribes candidates if no suitable Scheduled Castes candidates are available. One post at S. No. 14 reserved for Scheduled Tribes candidates but will be treated as reserved for Scheduled Castes candidates if no suitable Scheduled Tribes candidate is available. One post at S. No. 11 reserved for Scheduled Castes candidates if available otherwise to be treated as reserved for Scheduled Tribes candidates and failing both to be treated as unreserved.

One post at S. No. 6 reserved for Emergency Commissioned Officers/Short Service Commissioned Officers from the Scheduled Tribes community who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to Military Service/due to be released if such a suitable candidate is available otherwise to be treated as reserved for general candidates belonging to the category of such ECOs/SSCOs and failing both to be treated as unreserved.

1. One Senior Anaesthetist, Ministry of Health & Family Planning (Department of Health), Superitme. Grade II of Central Health Service, Class I. Pay Rs. 1300—60—1600—100—1800 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age limit 50 years. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualifications in Anaesthesiology e.g. M.D. / M.S. F.F.A.R.C.S. with Anaesthesiology as special subject or equivalent. (iii) Twelve years' standing in the profession. (iv) Extensive practical and administrative experience in the field of medical relief/medical research, medical education or Public Health Organisation.

2. One Geneticist, Regional Poultry Farm, Bangalore, Ministry of Agriculture. Pay Rs. 1100—50—1400. Age limit 45 years. Qualifications essential (i) Degree in Agriculture/Animal Husbandry/Veterinary Science of a recognised university or equivalent. (ii) Post-graduate degree in Poultry Genetics and Breeding or in Poultry Husbandry with Poultry Genetics/Breeding as one of the subjects of a recognised university or equivalent. (iii) About seven years' experience of management of a fairly large sized poultry farm.

3. One Joint Director (Storage and Research), Ministry of Agriculture (Department of Food). Pay Rs. 900—40—1100—50—1400. Age limit 45 years. Qualifications essential (i) Degree in Agriculture or degree in Science with diploma in Food Technology or Master's degree in Zoology or Bio-chemistry of a recognised university or equivalent. (ii) About ten years' experience in storage of foodgrains, maintenance of stocks or in the examination and inspection and analysis of foodgrains in Government departments or commercial house of repute.

4. One Senior Scientific Officer, Grade I, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) Second class degree in Electrical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in design and development of electrical instruments, pressurisation, cabin conditioning systems installations on aircraft.

5. One Senior Scientific Officer, Grade I, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) Second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in design and development in the field of airplane aerodynamics.

6. Two Deputy Directors (Mechanical), Small Scale Industries Development Organisation, Department of Industrial Development, Ministry of Industrial Development. Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised university/institution or equivalent. (ii) About five years' experience in a technical organisation or industrial concern of repute in production of light engineering stores. (iii) Should be thoroughly familiar with the latest technique of production and use of modern machinery, equipment and tools, as applied to the above trade.

7. One Assistant Professor in Electrical Engineering, Tripura Engineering College, Tripura. Pay Rs. 600—40—1000—50/2—1150. Age limit 40 years. Qualifications essential (i) First class Bachelor's degree or Post-graduate degree in Electrical Engineering of a recognised university or equivalent. (ii) About five years' experience in teaching, research or industry. (iii) Special

ఆంధ్రులకు న్యాయం జరగని పక్షంలో రాజీనామా

విజయనగరం తాలూకాకు చెందిన నలుగురు శాసన సభ్యుల సంసిద్ధత

విజయనగరం, నవంబర్ 3—"హక్కుల రక్షణ దినం" సందర్భంగా స్థానిక టౌన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శాసన సభ్యులు శ్రీయుతులు పి. సాంబశివరావు, గంట్లాన సూర్యనారాయణ, ఎ. సూర్యనారాయణ రాజు, శ్రీ పతి వి. కళావతి ప్రసంగిస్తూ, కడచిన 15 ఏళ్లుగా ఆంధ్రులకు జరిగిన అన్యాయాలనుగురించి వివరించారు. కేంద్రం ఆంధ్రుల హక్కులకు రక్షణ, న్యాయం కల్పించలేని పక్షంలో తాము రాజీనామాచేసి, ఆందోళనకు నాయకత్వం వహించగలమని వారన్నారు.

ప్రస్తుత ఆందోళన సందర్భంగా ప్రజలు ప్రశాంతంగా వుండాలని శ్రీ ఎస్. కె. జగన్నాథరావు, శ్రీ ఎ. ప్రకాశరావు విజ్ఞప్తి చేశారు.

ఆందోళన ప్రశాంతంగానే కొనసాగగలదని తాలూకా ఎస్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ వి. సోమినాయుడు హామీ ఇచ్చారు.

ఇప్పటివరకు పరిష్కారానికి సూచించిన పద్ధతులు గతంలో ప్రయత్నించబడేవేనని, ముల్కీ నిబంధనలను రద్దుచేయని పక్షంలో ప్రత్యేక రాష్ట్రం తప్పనిసరి అవుతుందని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఆర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

సర్వపూర్‌లో లాయర్లచే కోర్టుల బహిష్కరణ

నర్సపూర్, నవంబరు 3— ముల్కీ నిబంధనలకు నిరసనగా నర్సపూర్‌లోని మొత్తం 75 మందిలాయర్లు నిన్న కోర్టులను బహిష్కరించారు.

పట్టణంలోని అన్ని విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు తరగతులను బహిష్కరించి సమ్మె కొనసాగిస్తున్నారు.

అలమూరు తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేశ్వరం, నవంబరు 3— తూర్పు గోదావరిజిల్లా అలమూరు తాలూకాలోని అన్ని గ్రామాలలోను ముల్కీకి వ్యతిరేకంగా "ఆంధ్ర బంద్" పూర్తిగా నూటికి నూరు పాళ్లు జరిగినది.

మండపేట పట్టణంలో ప్రభుత్వం సంస్థలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలను పూర్తిగా మూసివేశారు. పట్టణంలో విద్యార్థులే ముల్కీ వ్యతిరేక వినాదాలు చేస్తూ పూరెగింపులు జరిపారు. వర్షం కురుస్తున్నప్పటికి విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శనలను జరిపారు.

అన్ని గ్రామాలలో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను పూర్తిగా మూసివేశారు. విద్యార్థులు గ్రామాలలో ముల్కీ వ్యతిరేక వినాదాలు చేస్తూ పూరెగింపులు జరిపారు. బస్సులు తదితర వాహనాలు పూర్తిగా ఆగిపోయాయి. తాలూకా అంతా పూర్తిగా స్తంభించిపోయినది.

భీమవరం వాణిజ్యమండలి

భీమవరం, నవంబర్ 3— స్థానిక చాంబరు ఆఫ్ కామర్సువారు మొన్న అత్యవసర సమావేశం జరిపి ఆంధ్రరాష్ట్ర సమైక్యత కొరకు ముల్కీ నిబంధనలను అమలుజరపరాదని శాంతి భద్రతలను పరిరక్షించవలెనని ప్రధాని, ముఖ్యమంత్రిని కోరుతూ తీర్మానించారు.

ముల్కీ నిబంధనలను అమలుజరిపితే జంటనగరాలలో ఆంధ్రులకు నివాస, ఉద్యోగావకాశాలు లేకుండా, తీరని అన్యాయం జరుగుతుంది కనుక ముల్కీ నిబంధనలను రద్దుపరచవచని కోరుతూ స్థానిక బార్ అసోసియేషనువారు ఏకగ్రీవంగా తీర్మానించి పూర్తిగా హర్తాళ్ జరపడంద్వారా తమ ఉద్దేశాలను కార్యరూపంగా వ్యక్తపరచారు.

విశాఖపట్నంలో ఊరేగింపు

విశాఖపట్నం, నవంబరు 3— భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంస్థకు చెందిన కార్మికులు ముల్కీ నిబంధనల అమలులకు వ్యతిరేకంగా మొన్న ఊరేగింపు జరిపారు. పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని అమలుజరపవలెనని వీరు వినాదాలు చేశారు. ప్రదర్శనపు శాంతంగా జరిగినది.

ముల్కీ నిబంధనల అమలులకు వ్యతిరేకంగా ఆంధ్ర యూనివర్శిటీ కళాశాల విద్యార్థులు, ఎ.వి.ఎస్. కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ వి.ఎస్. కృష్ణా కళాశాల విద్యార్థులు జరుపుతున్న సమ్మె క్రమంగా కొనసాగుతున్నది.

సమ్మె కొనసాగింపు

విజయవాడ, నవంబరు 3— తెనాలి, పెదరావూరు, రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, సత్యవేడు, పుత్తేరి, నరసాపురం, నేదునూరు, పొన్నూరు, ఇంటూరు, ఉయ్యూరు, నందిగామ, మాగల్లు, గిద్దలూరు, గుంటూరు, అచ్చంపేట, నర్తెరువల్లి, నెల్లూరు, నూళ్ళూరుపేట, కొయ్యలగూడెం, నరసాపురం, దేవరపల్లి, యర్నగూడెం, ఇంగిరెడ్డిగూడెం, పాలకొల్లు, యానాదుగూడెం, తిరుపతి కళాశాలలో, జూనియరు కాలేజీలలో, హైస్కూళ్ళలో, ఇతర పాఠశాలలో విద్యార్థుల సమ్మె నిరవధికంగా కొనసాగుతున్నది.

పెక్కుచోట్ల తోటనవరం పనుచున్నా విద్యార్థులు లెక్కచేయక పెద్ద ఊరేగింపులు జరిపి, ముఖ్యమంత్రి గిడ్డిబొమ్మను దగ్ధం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా గెజిటెడ్ అధికారుల చర్చలు

ఏలూరు, నవంబర్ 3—ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితికి మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లు చర్చించారు. కలెక్టర్ పి. ఎ. శ్రీ ఎ. ఎం. చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

వారు ఉపయం ఊరేగింపు జరిపారు. నిన్న దుకాణాలు, షాపులు, వ్యాపార సంస్థలు మూసివేశారు.

విజయపురి సౌత్‌లో ఆంధ్ర ఎస్. జి. ఓ.లు నిన్న సాయంత్రం బహిరంగసభ జరిపారు. ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరుతూ 900 మంది విద్యార్థులు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు సూచన

విజయవాడ, నవంబరు 3— కృష్ణాజిల్లా కంకిపాడుకు చెందిన శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు నేడొక ప్రకటనచేస్తూ తమ కిందివిధంగా తెలియజేశారు:

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 16 సంవత్సరాలు దాటినది. 1956లో అనాటి పెద్దమనుషుల ఒప్పందంతో ఇది అవతరించినది. ప్రాంతీయంగావున్న కొద్దిపాటి వ్యత్యాసాన్ని తగ్గించడానికి అయిదు సంవత్సరాల కాలపరిమితితో తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలకు గడువును విధించారు. ఆ పరిమితిని తదుపరి రెండు పర్యాయాలు పొడిగించారు. దీనివల్ల సమస్య పరిష్కారం కాకపోగా, అన్ని ప్రాంతాల ప్రజలలో అపోహలు చెలరేగాయి. ఈ పొరపాట్లను నివారించగా కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు దోహదం కాగలదని నమ్మినాను.

"ప్రస్తుతం మన రాష్ట్రంలో ఏర్పడిన విభిన్న దృక్పథాలకు సమన్వయ దృష్టితో ఆలోచించి సమగ్రత చెడకుండా చూడవలసిన చేసుకోవలసి వున్నది. అవసరమైతే ముల్కీలకు బదులుగా జనాభా ప్రాతిపదికన ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లను చేయవచ్చు.

"రాష్ట్ర రాజధాని రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తిగా పరిగణించాలి. అందువల్ల అక్కడగల రాష్ట్రప్రభుత్వ ఉమ్మడి కార్యాలయాలు కాని, అస్పత్రులు, విద్యాలయాలు కాని, ఇతర ప్రభుత్వ ఆధీనంలో సంస్థలు కాని, కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు కాని ఏ ఒక్కరి ప్రత్యేక ప్రాంతీయుల వసతికి రిజర్వు కాకూడదు.

"ముల్కీ రూల్స్‌ను తక్షణమే రద్దు చేయాలి. అంత అవసరమనుకుంటే ప్రస్తుతంవున్న ఏర్పాటు ప్రకారం 1974 మార్చి వరకు మాత్రమే వాటి పర్తింపు పరిమితం కావాలి.

"ప్రాంతీయ సంఘం ఏర్పాటు నిరవధికంగా కొనసాగే పద్ధతినుంచి పరిమితం చేయాలి. ఏ ఒక్క ప్రత్యేక ప్రాంతానికి బడ్జెట్టు పద్ధతి వుండకూడదు.

"ఉద్యోగులు ప్రాంతీయ పరిధిలోనాక రాష్ట్ర పరిధిలో పనిచేసే ఏర్పాట్లు చేసి సమైక్య పౌరసత్వ హక్కులను కల్పించాలి. ఉద్యోగ నియామకాలలో ప్రాంతీయతకు బదులుగా వేదరికం, సమాజంలో వెనుకబడినతనం, అర్హత ఆధారంగా కొనసాగాలి.

రాష్ట్రం నలుమూలలా వివిధ ప్రాంతాల నాయకులు సమష్టిగా పర్యటనలు జరపడం ద్వారా ఇతర సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమైక్యతను పెంపొందించడానికి కృషిచేయాలి."

ప్రధానికి శ్రీ పంతం పద్మనాభం లేఖ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, నవంబరు 3—తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు శ్రీ పంతం పద్మనాభం మొన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి లేఖ వ్రాస్తూ, ఉద్యోగాలు, ప్రవేశములు, విద్యా విషయాలలో 1969 నుంచి కూడా తెలంగాణా ప్రాంతం ప్రజలకన్నా ప్రత్యేక సౌకర్యాలను కల్పించినా, మరి వారు సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా తీసివేశారు. ఆంధ్రప్రదేశ్ దుర్గ పరిరక్షణకు వ్యతిరేకంగా, "ముల్కీ మంటి" కోసం ఎందుకు ఆందోళన చేస్తున్నారో అర్థం కావడంలేదన్నాడు.

వెంటనే "ముల్కీరూల్స్"ను రద్దు పరచవలసిన చేయాలి, లేదా ఆంధ్రప్రాంతంగా ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటైనా చేయాలి అని శ్రీ పద్మనాభం ఆ లేఖలో ప్రధానిని కోరారు.

పలు తావులలో ఆంధ్రుల హక్కుల రక్షణ దినం

ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరుతూ నంద్యాల, కడపలలో ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, నవంబరు 3— ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ.ల సంఘ ఆదేశానుసారం మొన్న ఇక్కడ "హక్కుల రక్షణ దినం" జరిపారు. జిల్లా ఎస్.జి.ఓ.ల సంఘ అధ్యక్షులు శ్రీ వి. ఆర్. రామానుజాచారి అధ్యక్షతన టౌన్‌హాలులో బహిరంగ సభ జరిగింది.

ఉపాధ్యక్షులు శ్రీ ఎం. లక్ష్మణరావు మాట్లాడుతూ, ముల్కీ నిబంధనలనుగురించి, ఇంతవరకు ఆంధ్రులకు జరిగిన అన్యాయాలను గురించి వివరించారు.

ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని శాసన సభ్యుడు శ్రీ పి. లక్ష్మీనారాయణ, శాసనసభ్యురాలు శ్రీమతి వి. నరోజినమ్మ, మహోదయ పత్రిక ఎడిటర్ శ్రీ టి. వి. శివరావు, జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ జి. స్వామినాయుడు, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వి. అప్పారావు, న్యాయవాది శ్రీ అర్. వెంగలరావు, శ్రీ టి. వి. రాఘవదాస్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ పి. సి. భాస్కరరావు మొదలైనవారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు.

ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని ప్రధానిని, ముఖ్యమంత్రిని కోరుతూ కార్యదర్శి శ్రీ బి. గుడినాథస్వామి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభలో ఆమోదించారు.

కేంద్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు కరవు భత్యం పెంచాలని ముఖ్యమంత్రిని కోరుతూ మరొక తీర్మానాన్నికూడా సభలో ఆమోదించారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ పి. హరనాథరావు వందన సమర్పణ చేశారు.

పాలకొండలో విద్యార్థుల సమ్మె కొనసాగింపు

పాలకొండ జూనియర్ కళాశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని కోరుతూ సమ్మె కొనసాగిస్తున్నారు. నిన్న విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు.

జిల్లాలోని దాదాపు అన్ని పాఠశాలలు మూసివేసినట్లు తెలుస్తున్నది. శ్రీకాకుళం, నరసన్నపేట, ఇచ్ఛాపురం, పోండేట, బొబ్బిలి, ఇతర పట్టణాలలోని విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

మందసాలో ఎస్. జి. ఓ. ల ఊరేగింపు

మందసా, నవంబర్ 3—ముల్కీ నిబంధనలు అమలుజరపకూడదని వినాదాలుచేస్తూ సుమారు రెండు వందలమంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు మొన్న ఇక్కడ ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపారు.

పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. దుకాణాలన్నీ మూసివేశారు.

కడపలో

కడప, నవంబరు 3— ఆంధ్రప్రదేశ్ ఎస్.జి.ఓ.ల సంఘ కడప జిల్లాశాఖ ఆధ్వర్యాన మొన్న ఇక్కడ "హక్కుల రక్షణ దినం" జరిపారు.

ఆ సందర్భంగా జరిగిన సభకు సంఘం అధ్యక్షులు శ్రీ కె. రామమూర్తి అధ్యక్షత వహించారు.

శాసనసభ్యుడు శ్రీఆర్. రాజగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ సి. భుజంగరావు, 'మా సీమ' పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి ఆ సభలో ప్రసంగిస్తూ, ముల్కీ నిబంధనల అమలును తాము గట్టిగా వ్యతిరేకిస్తామని ఎస్. జి. ఓ. లకు హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాల దృష్ట్యా ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కడప విద్యార్థి నాయకులు శ్రీ ఎ. రవీంద్రనాథ్ మాట్లాడుతూ, ముల్కీ నిబంధనల మునుగుర్రింద తెలంగాణా ప్రజలు పెద్ద భాగం కొరుకున్నట్లయితే, భవిష్యత్తులో పెద్ద అపాయం ఏర్పడుతుందని. ఆంధ్ర విద్యార్థులకు భవిష్యత్తు వుండదని చెప్పారు. మొత్తం పరిస్థితిపట్ల విద్యార్థులు తీవ్ర వైఖరి తీసుకొని, తెలంగాణా విద్యార్థులకు, వారి నాయకులకు తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు.

1972 ఆగస్టు ఒకటవ తేదీనుంచి కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరవుభత్యం రాష్ట్ర ఉద్యోగులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ముల్కీ నిబంధనలను తక్షణం రద్దుచేయాలని కోరుతూ సభలో రెండు తీర్మానాలను ఆమోదించారు. రాష్ట్రంలో మెజారిటీగావున్న ఆంధ్రులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయకూడదన్నారు.

విద్యార్థులకు శ్రీ మునిస్వామి విజ్ఞప్తి

నంద్యాల, నవంబరు 3—మార్కెటింగ్ యాక్సిస్టెంట్ మంత్రి శ్రీ డి. మునిస్వామి మొన్న ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, దౌర్జన్య చర్యలకు దిగవలదని విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు. ముల్కీ నిబంధనలను గురించి మాట్లాడడానికి "పెద్దలందరూ ఢిల్లీ వెళ్ళారని వారి నిర్ణయం కోసం వేచివుండాలని ఆయన చెప్పారు.

ఆ సభకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షత వహించారు. సభకు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎం. చిదంబరప్ప అధ్యక్షత వహించారు.

యూత్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ వి. నరసింహులు చేసిన విజ్ఞప్తికి సహకారం చేయడం, చాలా డిపోలవద్దకు ఎక్కువ రాజీనామా ఇవ్వాలని ఆంధ్ర ఉద్యోగులు, విద్యార్థుల సమైక్యత వర్ధిల్లాలని, ముల్కీ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని నినాదాలిస్తూ పట్టణమంతా ఊరేగింపు జరిపారు.

అనంతరం రాత్రి ఏడు గంటలకు బంగారుపేట పెద్ద బహిరంగ సభ ఏర్పాటుచేయబడినది. సభకు శ్రీ చిన్ని రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ప్రకాశం బోర్డు హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ సత్రా వెంకటరమణయ్య స్వాగతం పలికారు. సభలో డి. వి. రాఘవరావు(అడ్వకేటు) శ్రీ వి. వెంకటేశ్వర్లు (కన్వీనరు ఎస్. జి. ఓ. అసోసియేషన్), శ్రీ డి. ఆంజనేయులు, శ్రీ సి. కనకశేషరావు (ఆడ్వకేటు), శ్రీ కటారి బలరామిరెడ్డిగారలు 'ముల్కీ' పుట్టు పూర్వోత్తరాలను వివరిస్తూ, ఇకమీదట సమైక్య రాష్ట్రంలో ముల్కీ నిబంధనలకు తావులేదని. ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య విచక్షణ పాటించడం సబబు కాదని తీర్మానించారు. శ్రీ ఎం. సాంబారావు, శ్రీ ఎ. రాజవర్ధనరావు అను ఇద్దరు పూర్వ విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. శ్రీ చిన్ని నాగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది.

చీరాలలో సభ

చీరాల, నవంబరు 3—మొన్న ఇక్కడి తాలూకా ఎస్. జి. ఓ.ల సంఘం అధ్వర్యాన ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రఎస్.జి.ఓ.ల స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీ జి. వీరమణయ్య ఉపన్యసించారు.

సభకు తాలూకా సంఘం ప్రెసిడెంటు శ్రీ సి. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఇ. శ్రీనివాస్ స్వాగతం పలికారు.

సభలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మల్లాది రామమూర్తి, స్వతంత్ర పార్టీ నాయకులు పేర్ హస్సాన్, రాజ్యసభ సభ్యులు శ్రీ నూతలపాటి జోసెఫ్ సర్వశ్రీ పెడబల్లి శ్రీరాములు, ఎన్. రాజగోపాల్, సి. నారాయణమూర్తి, గిరి సత్యనారాయణ ప్రసంగించారు.

అనంతపూర్

అనంతపూర్, నవంబర్ 3—మొన్న ఇక్కడ యువజన సంఘం అధ్వర్యాన ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిగినది. స్థానిక రేడియో హౌస్‌లో బహిరంగసభ జరిగినది. పోలీసువారు కుదుర్చున్నప్పటికి సభ కొనసాగినది.

ఈసభకు తేలకి గంగన్న అధ్యక్షత వహించారు. సమాన హక్కులులేని సమైక్య రాష్ట్రం వద్దని శ్రీయుత జగన్నాథరాయుడు, నందూరు సుబ్బారావు, సుబ్రహ్మణ్యం పుట్టపోర్తి మహేశ్వర్, భాస్కరరాజు ప్రసంగించి యువజన సంఘానికి ముద్దుగా అనవరతం కృషిచేయవలసిందిగా విద్యార్థులు నిలిచారు. ఎన్నో అటంకాలు ఎదురైనప్పటికి సమ్మె కొనసాగించగలదని యువజన సంఘంవారు తీర్మానించారు.

నర్సరావుపేటలో హక్కుల రక్షణ దినం

నర్సరావుపేట, నవంబర్ 3— ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ.ల సంఘం మొదట మేరకు "ఆంధ్రుల హక్కుల పరిరక్షణ దినం" జరుపబడింది. వేయిమంది ఉద్యోగులతో పుర వీధులలో ఊరేగింపు జరిగింది. గెజిటెడ్ ఆఫీసర్స్ కూడా పాల్గొనడం ఈ ఊరేగింపులో విశేషం.

అనంతరం ఒక బహిరంగసభ జరిగింది. తాలూకా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు.

శ్రీ పి. నిలకంఠయ్య ముల్కీ సమస్యకు సంబంధించి సంఘం వైఖరిని వివరించారు.

శ్రీయుతులు డి. కృష్ణారెడ్డి, ఎక్కిరాల కనకయ్య గుప్తా, ఎం. లక్ష్మయ్య, పోపూరి క్రమ్మానందం, సైదా, కొత్తూరి వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్ర సమగ్రత పరిరక్షణ దృష్ట్యా, ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని సూచించారు.

"ముల్కీ సమస్యపై కేంద్రం నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలి"

ప్రధానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి

కడప, నవంబర్ 3—ముల్కీ నిబంధనల అమలు సమస్యపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలని పార్లమెంటు సభ్యులు శ్రీ పి. ఈశ్వరరెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలు ఎప్పటివో పూర్వకాలం నాటివి. పక్షపాత బుద్ధితో చేయబడినవి కనుక ఆంధ్రులకు ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. ఇంటనగరాలలోని ఆంధ్రుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని కేంద్రంనిర్ణయాన్ని వెంటనేప్రకటించాలని ఆయన ప్రధానికి పంపిన టెలిగ్రామ్‌లో సూచించారు.

నిర్ణయం చేయడంలో జాప్యంవల్ల ప్రజల సమైక్యభావం ఇప్పటికే దెబ్బతిన్నదని, ఇంకా ఆలస్యమయితే అభివృద్ధి నిరోధక విచ్ఛిన్నకర శక్తులకు తావిచ్చినట్టు కాగలదని ఆయన అన్నారు.

'ప్రత్యేక రాష్ట్రమే అంతిమ పరిష్కారం'

కాకినాడ పాత్రికేయుల సమావేశం అభిప్రాయం

కాకినాడ, నవంబరు 3— ద్వితీయశ్రేణి పౌరులుగా పరిణమిస్తున్న ఆంధ్రుల హక్కులకు పూర్తి రక్షణ కల్పించనిపక్షంలో ప్రత్యేక రాష్ట్రమే అంతిమ పరిష్కారం కానందన్న అభిప్రాయాన్ని మొన్న ఇక్కడ జరుగుతున్న సమావేశమయిన పట్టణ పాత్రికేయులు వ్యక్తంచేశారు.

రాష్ట్ర సమగ్రత పరిరక్షణ దృష్ట్యా, ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని సూచించారు.

విజయవాడ డివిజన్‌లో 18 రైళ్ళ అటకాయింపు

విద్యార్థుల ముల్కీ రూల్స్ వ్యతిరేకోద్యోగ ఫలితంగా

విజయవాడ, నవంబరు 3— విద్యార్థులు ముల్కీ రూల్స్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళన కారణంగా దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో నేడు 18 రైళ్ళ రాకపోకలకు రెండు మూడు గంటల నుండి అంతరాయం ఏర్పడింది.

నేడు రాకపోకలు నిలిచిపోయిన ముఖ్యమైన రైళ్ళలో ఢిల్లీ — టాంగ్ మద్రాస్ జనతా, లింక్ ఎక్స్‌ప్రెస్‌లు, టాటా—మద్రాస్ ఎక్స్‌ప్రెస్, మద్రాస్—కాకినాడ నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, మద్రాస్—హౌరా ఎక్స్‌ప్రెస్‌లు వున్నాయి.

ఆంధ్ర ప్రాంతంలోని విద్యార్థులు ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. వారు తరగతులకు హాజరుకావడం లేదు.

విజయవాడలో సభలు, ఊరేగింపులపై నిషేధం పొడిగింపు

విజయవాడ, నవంబర్ 3—విజయవాడలోని కొందరు విద్యార్థులు ముల్కీరూల్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు, సభలు, ఊరేగింపులు మొదలైనవాటిని ఇంకా కొనసాగించే ఉద్దేశంతో వున్నకారణాన పట్టణ మునిసిపల్ పరిధుల్లోనే పోలీసు చట్టం 30 వ సెక్షన్ క్రింద సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపరాదని ఆదేశిస్తూ, వాటిపై లోగడ జారీ చేసిన నిషేధపు టుత్తర్వులను ఈ నెల రెండవతేదీ అర్ధరాత్రినుంచి పదవ తేదీ అర్ధరాత్రివరకు పొడిగించినట్టు స్థానిక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎ. ఆర్. మురళీధర్ నేడొక ప్రకటన చేశారు.

కాకినాడ బార్ అసోసియేషన్, సామర్లకోట రైతుసంఘం ఏకగ్రీవంగా తీర్మానించాయి. లేదిపక్షంలో ప్రశాంతంగా ఆంధ్రరాష్ట్రంగా విడిపోవడమే ప్రత్యామ్నాయ మార్గమని కూడా వారన్నారు.

ఎందువల్ల బ్రూ అంత ప్రజాదరణ పొందినది?

ఒక్క బ్రూ మాత్రమే స్ట్రాంగ్ మరియు కాఫీ సువాసన కలిగియున్నది



బ్రూ-సరసమైన ధరకు లభించు చిక్కని, స్ట్రాంగ్ ఇన్‌స్టెంట్ కాఫీ

OBM 2711 B/I TEL

"శాంతి ఒప్పందంపై సంతకాలకు ముందు కొన్ని సంశయాల నివృత్తి"

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ పటుదల

వాషింగ్టన్, నవంబరు 3—

ఇటీవల జరిగిన వియత్నాం శాంతి ఒప్పందంపై సంతకాలు జరగడానికి ముందు హానోయ్‌లో అన్ని సంశయాల నివృత్తి జరగాలని ప్రెసిడెంట్ నిక్సన్ స్పష్టం చేశారు.

సంకల్పించిన పరిష్కారం విష్ణుం ఒప్పందం జరగగలదన్న అభిప్రాయాన్ని కాకుండా వివరించడానికి ఇంతకుముందు వున్న అపార్థాలను తొలగించవలసివుంటుందని ఆయన నిన్న ఇక్కడి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

"ఒప్పందం సక్రమంగా వున్నట్లయితే ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా దానిపై సంతకాలు చేయడానికి మేము సిద్ధంగావున్నాము." అని ఆయన పేర్కొన్నారు.

వియత్నాం శాంతిసాధన కృషిలో పెద్ద విజయం లభించిందని ఆయన అమెరికన్ ప్రజలకు చెప్పారు.

ఎన్నికల ప్రచార సందర్భంగా ఆయన ఈ టెలివిజన్ ప్రసంగం చేశారు.

మరొక తప్పా చర్చలు జరగవు

ఈ వారాంతంలోగా హెన్రీ కిసింజర్ ఉత్తర వియత్నాం ప్రతినిధులతో మరొక తప్పా చర్చలు జరపగలదన్న వార్తను ఇక్కడి ప్రభుత్వ వర్గాలవారు ఖండించారు.

ప్రెసిడెంట్ ప్రత్యేక దూత నేడు పారిస్ వెళ్ళనున్నట్లు ఈ వార్తలో పేర్కొనడం జరిగింది. ఈ వార్త నిజంకాదని అధికార వర్గాలవారు చెప్పారు.

కిసింజర్ నిన్న ప్రెసిడెంట్ నిక్సన్‌తో ఒక గంటసేపు చర్చలు జరిపారు.

యుద్ధ విరమణపై తాను విధించిన వరతులను ఎడనాడకుండా అమెరికా దృఢంగా వున్నది.

యుద్ధ విరమణ ఇంకా పెట్టు వారాలుపట్టవచ్చునన్న వదంతులు వినవస్తూ వుండగా నిక్సన్-కిసింజర్ చర్చలు జరిగినవి.

ఉత్తర వియత్నాం వివరణ

టోక్యో, నవంబర్ 3— తొమ్మిది అంశాల శాంతి ప్రతిపాదనను అంగీకరిస్తూ నిక్సన్ అక్టోబర్ 20, 22 తేదీలలో తమ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్‌కు సందేశాలు పంపారని, అక్టోబర్ 31 న సంతకాలు జరగాలని సూచించారని, ఉత్తర వియత్నాం వెల్లడించింది.

సైగాన్‌లో కిసింజర్ చర్చలు ఇదివు తున్నప్పుడు నిక్సన్ సందేశాలు పంపాయని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ పేర్కొన్నది.

శాంతి ఒప్పందంపై అమెరికాతో రహస్య చర్చలు ఇక జరపబోమని ఉత్తర వియత్నాం స్పష్టం చేసింది. థియూ రాజీనామా చేయాలన్న తన వాదనను దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

శాంతి సాధనకు తానే ప్రతిబంధకంగా వున్నట్లు థియూ విరూపించుకున్నాడని విప్లవ ప్రభుత్వం ప్రతినిధి ఒకరు అన్నారు.

వాల్టీమ్ హర్షం

వియత్నాం శాంతి సాధన కృషిలో ప్రగతిపట్ల ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ హర్షం వెలిబుచ్చారు.

వీలైనంతత్వరగా యుద్ధం ముగిసేటట్టు చూడబోమని ఆయన అన్నారు.

వాషింగ్టన్, హానోయ్ ఒప్పందంలో ఇండోచైనా మొత్తం యుద్ధం విరమించాలన్న నిర్ణయం లేదని, దక్షిణ వియత్నాంలో యుద్ధ విరమణ పాటించాలని మాత్రమే వున్నదని ఆయన అన్నారు.

మందసా సమీప గ్రామంలో నక్సలైట్స్ కాల్పులు

ఒకనికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3— శ్రీకాకుళం జిల్లా మందసా పోలీసు స్టేషన్ పరిధిలోని చెప్పూడు గ్రామంలో గత మంగళవారం నాడు నక్సలైట్లు జరిపిన కాల్పులలో కేదారి అను గ్రామస్థునికి గాయాలు తగిలినట్లు పోలీసుప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

ఇద్దరు మహిళలతోసహా నలుగురు నక్సలైట్స్ పోలీసులపై దాడిజరిపి తప్పించుకోవడం జరిగింది.

చెప్పూడు గ్రామంలో కొందరు నక్సలైట్లు తలదాచుకుంటున్నట్లు కేదారి అను గ్రామస్థుడు అందించిన వర్తమానాన్నిబట్టి మందసా పోలీసుదళం ఒకటి వారిని పట్టుకొనడానికి బయలుదేరింది.

నక్సలైట్లను చూచిరావలసిందిగా పోలీసులు కేదారిని పంపగా నల్గురు నక్సలైట్స్ అతనిపై కాల్పులు జరపగా గాయపడ్డాడు.

తప్పించుకు పారిపోయిన నక్సలైట్లలో గొరకుల రాంబాబు, పొట్టనవల్లి నారాయణరావు, శృంగవరపు జయమ్మ, పొట్టనవల్లి పేరమ్మ వున్నారు.

ఒరిస్సా గవర్నర్‌గా బియమితులైన శ్రీ బి. డి. జెట్టి నవంబర్ రెండవ తేదీన మాట్లాడుతూ రాజభవన్‌లపై చేసే ఖర్చు బట్టి దుబారా అనడం సబబు కాదని పేర్కొన్నట్టు బెంగుళూరు వార్త.

సమైక్య రాష్ట్రంవల్ల తెలంగాణా ప్రజలకే ఎక్కువ ప్రయోజనం

కౌన్సిల్ సభ్యులు శ్రీ అక్కల కోటయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3— సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా ఏర్పడిన ముల్కీ నిబంధనల సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్ర ప్రాంతానికంటే తెలంగాణాకు చెందినవారే ఎక్కువ ఒరిమిని ప్రదర్శించాలని కోరుతూ శాసనమండలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య ఒక ప్రకటన చేశారు.

ఆయన ఇలా అన్నారు: "తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా కన్నకలలు పండించి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఉభయ ప్రాంతాలవారు ఎంతో కష్టించి, ఎన్నో శ్రమల కోర్చి దాని అభివృద్ధికి పాటుపడుతున్నారు. వారి కృషి ఫలితంగా ఎంతో అభివృద్ధి కలిగింది.

ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి ఒక కొత్తరూపం ఏర్పడింది. బహుశా కొద్ది కాలంలో భారత దేశంలో రెండవ మహానగరంగా అభివృద్ధిచెందే దిశగా మార్పులు కలిపిస్తున్నాయి. ప్రభుత్వోద్యోగాల సంగతటుంచి, పరిశ్రమలు, వ్యాపారాలు, హోటళ్ళు, భవనాలు, వాహనాలు పెరిగిన కారణంగా ఎంతో మందికి బ్రతుకుదెరువు ఏర్పడింది.

ఇందులో ఎక్కువ ప్రయోజనం పొందిన వారు తెలంగాణా వారనడం యథార్థం. 5 ఏళ్ళ నాటి నిజాం వర్మానా ఆధారం చేసుకుని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అది ఇపుడు అక్షరాలా అమలుజరగాలంటే ఆంధ్ర ప్రాంతంవారికి ఎంతో అన్యాయం జరుగుతుంది. వారు తమ రాజధాని అనుకుంటున్న గడ్డమీదే రెండవ తరగతి ప్రజలుగా జీవించవలసివస్తుంది.

ఇది ఆంధ్రప్రాంతంవారు సహించరు. సుప్రీంకోర్టువారు ముల్కీ నిబంధనలు చెల్లకూడని తీర్పు ఇచ్చినా, రెండు ప్రాంతాల మధ్య పొరపొచ్చాలు లేకుండా సర్దుబాటు చేసుకునే ఏర్పాటుచేసుకొనడానికి కాదన లేదు. ఈ సత్యాన్ని గ్రహించక కేవలం మంకుపట్టుతో ముల్కీనిబంధనలు అక్షరాల అమలుజరపాలంటే ఆంధ్ర ప్రాంతంవారికి "మీ దారి మీరు చూసుకోండి" అన్నట్టవుతుంది. అంతేకాదు. మన మెంతో ఆశతో ఎదురుచూస్తున్న భవిష్యదభివృద్ధికి బరమగీతి పాడినట్టే అవుతుంది.

ఆంధ్రప్రాంతంవారికి అన్యాయం జరగకుండా సర్దుబాటు చేస్తున్నా, సమైక్య ఆంధ్ర వల్ల ఎక్కువ లాభాన్ని పొందగలిగేది తెలంగాణా వారేనన్న విషయాన్ని గుర్తుపెట్టుకుని, కేంద్రంలోని పెద్దలు చెప్పినట్టు ప్రవర్తించి, తమ మంకుపట్టు విడనాడాలని తెలంగాణా నాయకులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంవారు కూడా మరికొంత ఓరిమి చూపాలని కోరుతున్నాను.

ముల్కీ అమలును కోరుతూ తెలంగాణాలో ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 3— తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన తెలంగాణా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు పెద్ద ఊరేగింపు జరిపారు. ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలుజరపాలని వీరు కోరారు.

ఊరేగింపుకు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ విఠలరావు నాయకత్వం వహించారు. డాక్టర్లతోసహా అధికారులందరు ఊరేగింపులో పాల్గొన్నారు.

"నాన్-ముల్కీలు వెనుకకు వెళ్ళండి" "ముల్కీ నిబంధనలను అమలుజరపాలి" అని నినాదాలు చేశారు.

అనంతరం ఎన్. జి. ఓ. హోంపద్ద బహిరంగసభ జరిగింది.

శ్రీయుతులు శ్రీనివాసరావు, కోటిరెడ్డి, శెలూ, మల్లారెడ్డి, లక్ష్మయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ముల్కీ నిబంధనల అమలులో జాప్యం

తెలంగాణా ఎన్.జి.ఓ. సమావేశం విమర్శ

హైదరాబాద్, నవంబర్ 3— రాష్ట్రంలోని రెండు ప్రాంతాల నాయకులు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు, యువకులు విద్యార్థులతో ప్రధాని దర్శనంవల్ల అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదురుతుందన్న ఆశాభావాన్ని కాదీ. గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి వ్యక్తపరిచారు.

ముల్కీ నిబంధనలను అమలు పరచడంలో జరుగుతున్న జాప్యానికి విన్న ఇక్కడ జరిగిన తెలంగాణా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సమావేశం ఆగ్రహాన్ని వ్యక్తపరచింది. ఎట్టి జాప్యం లేకుండా అని అమలుజరపాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశంలో శ్రీ ఎన్.ఎస్. గుప్త, మేజర్ రంగస్వామి, యూనియన్ నాయకులు శ్రీ జస్టీలాల్, చంద్రయ్య ప్రభృతులు ప్రసంగించారు. సమావేశానికి శ్రీ దాబూరావువర్మ అధ్యక్షత వహించారు.

తెలంగాణా యువకులు, విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం సమావేశం విన్న నాయంత్రం కూడా శ్రీ కె. సుధాకర్ అధ్యక్షతన జరిగింది.

ముల్కీ నిబంధనలు తక్షణమే అమలు పరచాలని, ప్రజలకు నమ్మకం లేని దృష్ట్యా తెలంగాణా మంత్రులు, శాసనసభ్యులు రాజీనామా చేయాలని సమావేశం కోరింది.

సమావేశంలో శ్రీయుతులు బి. సత్యనారాయణరెడ్డి ఇ. వి. పద్మనాభన్, సి. ఎల్. పి. ఆర్. బి. మూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

సరసంపేట

సరసంపేట, నవంబరు 3. పరంధామలిలా సరసంపేట జూనియర్ కాలేజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విద్యార్థి నాయకులు శ్రీ ఎన్. సౌమ్య నాయకత్వాన ఊరేగింపుచేసి, స్థానిక పబ్లిక్ పార్కులో విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సమావేశమై, సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవిస్తూ ముల్కీనిబంధనలను వెంటనే అమలు జరుపవలెనని కోరుతూ శ్రీ కె. బుచ్చయ్య, శ్రీ టి. బుచ్చయ్య మొదలగు విద్యార్థి నాయకులు ఉపన్యసించారు.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, నవంబరు 3—

వెండి 1 కి. గ్రా.	510.00
వెండి 10 గ్రా.	5.20

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	490.00
పాలకొల్లులో	450.00
అమలాపురంలో	430.00

అపరాలు

కందులు	167.00
మినుములు	225.00
పెసలు	200.00
శనగలు	135.00
పేరుశనగ సూనె	495.00
పసుపు	180.00

బియ్యం

అప్పుడప్పు సెంటర్లు 100 కి. గ్రా.	128.00
	150.00

ధాన్యం

అప్పుడప్పు సెంటర్లు 100 కి. గ్రా.	80.00
	93.38

మద్రాసు మార్కెట్టు

(పేపెలింగ్)

మద్రాసు, నవంబరు 3—

పేరుశనగపప్పు	175.00
పేరుశనగసూనె	445.00
పేరుశనగపిండి	57.50
ఆముదంసూనె	440.00

విరుద్యోగులైన ఇంజనీర్లు, టెక్నీషియన్‌ల సహకార పద్ధతిపై నెలకొల్పుతున్న స్కూటర్ల ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమైనట్టు అరెస్సీ వార్త.

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

నేడే చూడండి
విజయవాడ-అలంకార్‌లో
చలం సమర్పించు
శ్రీ రమణ చిత్ర వారి
మట్టిలో మాణిక్యం
చలం, భానుమతి, జమున
మొదలగువారు

నేడే విడుదల
ఎ. వి. ఎం. వారి
లేత మనసులు
గుంటూరు — లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్
కాకినాడ — మినర్వాటాకీస్
విజయనగరం — మినర్వాటాకీస్
తెనాలి — రత్నాటాకీస్
భీమవరం — వెంకట్రామాటాకీస్

నేడే చూడండి!
శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
పాపం పసివాడు
(ఈస్ట్‌మన్ కలర్)
లక్ష్మీ ఫిలింస్

ఆకాశవాణి

ఆదివారం, నవంబర్ 5

విజయవాడ

ఉ॥ 5.55 ప్రసార విశేషాలు, 6.45 పొలంపనులు, 7.15 సంగీతశిక్షణ (సీనియర్లకు), 7.30 అమరవాణి భాగవతమహాభారతాలలో శ్రీకృష్ణుడు-ప్రసంగం అప్పల్లి సోమేశ్వరశర్మ, 7.45 హిందీపాఠం, 8.20 బొమ్మరిల్లు సంగీతపాఠం: మల్లిక్ మామయ్య బాణసంచా దీపావళిపై నాటిక, మ॥ 11.45 చిత్రతరంగిణి, 1.10 పనిడివంటలు, 1.20 చిత్రతరంగిణి, 1.30 రంగవల్లి, 2.10 చల్లా కృష్ణమాచార్యులు వయొలిన్ జొన్నల గడ్డి సింహావలోకనశాస్త్రీ: మృదంగం, సా॥ 6.20 మహారథికర్ణ-బుర్రకథ: తిరువీధి పురుషోత్తం, బృందం, 6.55 నేద్యసమాచారం, 7.10 రసమాధురి, 7.15 పంటసీమలు, 7.45 యువభారతి పిల్లలసంగీతం వైజ్ఞానిక విశేషాలు, 8.31 పరవళోదిని—సమస్యాపూరణం, 9.15 స్పాట్‌లైట్, 9.30 జానపదగేయాలు.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.04 మంగళధ్వని కార్యక్రమవివరణ, 6.55 పాడి-పంట, 7.15 సంగీతశిక్షణ, 7.30 అమరవాణి, 8.30 ముప్పస్వామి దీక్షితులవారి కీర్తనల ఆధారంగా ప్రత్యేక కార్యక్రమం-సమర్పణ: పి. కుప్పుస్వామి, పాల్గొనేవారు: కె. పుష్ప, బి. ప్రమీల, కె. రాజ్యలక్ష్మి, పాలాల సావిత్రి దేవి, 9.50 లలిత సంగీతం, మ॥ 12.40 ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ డాక్యుమెంటరీ రూపకం, 1.10 చిత్రతీసీమ, 1.30 కదంబ కార్యక్రమం సమర్పణ: ఎన్. కామేశ్వరి, 2.10 బాల-నోదం విజయపురి—క్విజ్, ఉప్పుపొట్లాలు—రూపకం, 3.05 సంక్షిప్త శబ్దచిత్రం, సా॥ 5.30 వీణ, వయొలిన్, 6.30 గ్రామసీమలు, 6.55 స్త్రీనమాచారం, 7.00 అనగ అనగ-కథావిక, 7.45 చిత్రసీమ, 8.00 విజ్ఞానప్రగతి: పరిణామశాస్త్రం ప్రసంగం డాక్టర్ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి, 8.10 ఈ మానవుపాట, 8.15 చిత్రసీమ, 8.30 సమస్యాపూరణం, 8.45 లలితసంగీతం, 9.15 లయవిన్యాసం, 9.30 జానపదగేయాలు—సమర్పణ: వింజమూరి సీతాదేవి, 9.45 పేక్ హూప్సేన్ సాహెబ్: క్లారినెట్.

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 కర్ణాటక సంగీతం, 7.30 చిత్రసీమ, 7.50 పనుపీఠులు, 8.10 ఫిల్మ్ గానే, 8.20 నాటిక, 9.00 ఛాజ్లీస్ ఎం.ఎ. సతేక్, 10.2 జె. వి. ఎస్. రావు, తైమ్ హూప్సేన్‌ఖాన్ సారంగి, మ॥ 2.00 ఫిల్మ్ గానే, 2.30 ఖవ్వాలియాన్, సా॥ హిందూస్థానీ సంగీతం, 5.45 చిత్రసీమ, 6.00 ఇంద్రధనుస్సు, 6.30 పాశ్చాత్య సంగీతం, 7.05 జానపదగేయాలు, 7.50 ఫిల్మ్‌గానే, 8.35 సుగం సంగీత్, 9.30 వాద్యసంగీత్.

మద్రాస్—ఎ

ఉ॥ 6.30 కార్యక్రమ వివరణ, 6.35 సంగీతామృతం: చెంబై వైద్యనాథ భాగవతార్, 7.25 వాద్యసంగీతం, 7.35 సంగీత పాఠం, 7.45 ఎ. పి. కోమల, 8.30 వీణ, 10.04 కె. లక్ష్మణన్, మ॥ 12.50 పుంతనాల వెంకటేశ్వరరావు, 1.30 టి. ఆర్. మహాలింగం: వేణువు, 5.04 ధర్మాంబాళ్ వైద్యనాథన్, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.04 వి. వి. శంగోపన్, 9.15 చిత్తూరి సుబ్రహ్మణ్యపిళ్లై—వి. కె. విశ్వనాథశర్మ వయొలిన్, వి. కె. శ్యామసుందర్ మృదంగం, 10.30 హిందూస్థానీసంగీతం: రాధికా మోహన్ మైత్రా: మోహన్‌వీణ, పండిట్ రవిశంకర్: సితార్.

మద్రాస్—బి

ఉ॥ 7.45 మదురై సోదరుల నాదస్వరం, 8.20 అటవిడుపు, మ॥ 11.04 కళారంగం, 1.30 దీపావళి పండుగ: ఆధునిక యక్షగానం—రచన ఆంధ్ర, విప్లవహాయా నాదరం: రచన బి. వరదీకాంతరావు, సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం.

శుభవార్త

స్త్రీలు, పురుషులు, బిడ్డలు శరీరములో ఏ భాగములోనైనా, ఎన్నాళ్ళనుండి బాధపడుచున్నా, మొండి వ్యాధుల చికిత్సకు నాడీ ప్రవీణులు డాక్టర్ N. S. రావు లేక C. S. రావు గార్లను సంప్రదించండి.

సంప్రదించుటకు కొన్ని ముఖ్యవ్యాధులు:— కడుపునొప్పి ఉలనొప్పి, చక్కెరవ్యాధి, ఉబ్బసం, మూర్ఛలు, రక్తప్రసారం ఎక్కువ, తక్కువ, కొమ్ములు, చర్మవ్యాధులు మొలలు, నరాలలో బలహీనత, మేహవ్యాధులు, స్త్రీల ఋతువ్యాధులు, పిల్లలు లేనివారు, లావుపాటివారు, సన్నగా వున్నవారు, అన్నిరకాల బలహీనతలు సంప్రదించవచ్చును.

ఈ దిగువ పింటర్లలో పర్యటన కార్యక్రమం జరుగును -6వ తేదీ కడప: ద్వారకా లాడ్జి; 7 & 8 వ తేదీలు మద్రాసు: హరినివాస్, 4, తంబుచెట్టివీధి; 9 వ తేదీ: తిరుపతి బాలాజీభవన్; 10వ తేదీ చిత్తూరు: ఎమ్. ఎస్. ఆర్. లాడ్జి; 11 వ తేదీ మదనపల్లి శ్రీలాడ్జి బెంగుళూరు బస్‌స్టాండ్ పద్ద; 12 & 13 తేదీలు బెంగుళూరు న్యూ మైసూర్ కేఫ్ (కెంపెగౌడ రోడ్); 14వ తేదీ అనంతపురం: శాంతినివాస్ ఇంజరింగ్ రూమ్సు (మునిసిపల్ ఆఫీసు ఎదురుగా); 15 వ తేదీ కర్నూలు: న్యూ ఇండ్‌లాండ్స్ హోటల్; 16 వ తేదీ పంద్యాల: అజంతా హోటల్ (పిల్లు మురళీ కేఫ్); 17 వ తేదీ మహబూబ్‌నగర్: గణేశ్ లాడ్జి; 18 & 19 తేదీలు హైదరాబాద్: హెడ్డాఫీసు; 20 వ తేదీ సూర్యాపేట: మద్రాస్ కేఫ్ లాడ్జి; 21 వ తేదీ కొత్తగూడెం: రామాభవన్ లాడ్జి; 22వ తేదీ ఖమ్మం: శేషమహల్ లాడ్జి; 23 వ తేదీ వరంగల్: హోటల్ నిజాంరాజ్; 24 వ తేదీ కరీంనగర్: ప్రకాష్ లాడ్జి; 25వ తేదీ జగిత్యాల: సర్దారు సత్రం; 26 వ తేదీ లక్కిపెట్టిపేట: లక్ష్మీలాడ్జి (సంతోష్ మెడికల్‌హాల్); 27 వ తేదీ నిర్మల్: ఆనర్సు మెడికల్ హాల్ (శాంతినివాస్‌పద్ద); 28 వ తేదీ: నిజామాబాద్: తాజ్‌మహల్‌లాడ్జి (రైల్వేస్టేషన్ పద్ద)

H. O. అడ్రసు: వాడీ ప్రవీణ డా॥ N. S. రావు ఎమ్. బి. హెచ్.

రావూస్ ప్రొడక్ట్సు 6-2-961, బైరతాబాదు. హైదరాబాదు-4, ఫోన్: 38498.

బ్రాంచి ఫిజిషియన్: డా॥ C. S. రావు ఎం.డి.-హెచ్.

సి/బి. 29-సి క్యాంపు, కర్నూలు

SWASTIK

Printed and Publishedby K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao.

పొగాకు కొనుగోలు మాత్రమే మా లక్ష్యమైనప్పుడు

పొగాకు కొనటం, అమ్మటం మా వ్యాపారం. కాని కొత్త ప్రదేశాలను పొగాకు పంట క్రిందకు తీసుకురావటానికి సహాయపడ్డాము. దేనికి?

పొగాకు పరిశ్రమ అభివృద్ధికోసమై వేసిన దీర్ఘకాల పథకాలు అమలుపర్చుటకోసం.

భవిష్యత్తును గూర్చి ఆలోచించటం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము. నాగార్జునసాగర్ ఆనకట్టవలన ఆంధ్ర ప్రదేశ్‌లో పొగాకు పండిస్తున్న భూములలో కొంత భాగం యిక వీరుపెట్టి పండించే ఆహార ధాన్యాల పరము అవుతుంది.

ఈ లోటును పూర్తి చేయటానికి పొగాకు పండించే యితర ప్రదేశాలను అన్వేషించాలి. విదేశీయ కాతాదారుల అభిరుచులలో యీ లోపల వచ్చిన మార్పుల దృష్ట్యా, వేరే రకమైన భూములలోను, వాతావరణ పరిస్థితులలోను పొగాకు పండించవలసి వస్తుంది.

కొత్త ప్రదేశాలలో విస్తరణ చేస్తూ, పరికొత్త వ్యవసాయిక పద్ధతులను యీ పొగాకు పండించుటకై ప్రవేశపెట్టాలి. రైతులకు కొత్తదైన యీ పంటను పండించటం కోసం శిక్షణ యివ్వవలసి ఉంటుంది. ఈ ఎత్తులో జరిగే అభివృద్ధి పథకం కోసం ఎంతో మంది కర్మచారులు కావాలి. వీరు, హెచ్చూడులో మేము నిర్వహించే విద్యాలయములో తయారౌతారు. మేము యిప్పటిదాకా సాధించినది ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలలోను, మైసూరులో కొన్ని ప్రాంతములలోను సాధించగలిగినవి గణనీయమైనవి. ఎగుమతి చేయబడు పండు రకాలు—ఫ్లూ క్యూరెడ్ వర్జీనియా పొగాకు, బైటు బర్లీ, మరియు వాటు పొగాకు మేము అభివృద్ధి చేసిన రకాలలో ఉన్నాయి. సమస్యలను మొదలంట పరిశోధించువారు ఒకరు కావాలి మరి..

కొత్త ప్రదేశాలలో పొగాకు పండించటానికి మేము ఎందుకు ప్రోత్సహిస్తున్నాము?

ఐ ఎల్ టి డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి — పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము!

G.R.C.4182